

18 వ వసంతంలోకి


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

గ్రేటర్ హైదరాబాద్





గురువారం 13 ఫిబ్రవరి 2025 పేజీలు 10


## మియాపూర్‌లో ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు



చందానగర్,మేజర్ న్యూస్ : మియాపూర్ మెట్రో నుండి బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు ఫుట్ పాత్ ఆక్రమణలను బుధవారం చందానగర్ సర్కిల్ జీహెచ్ఎంసీ టౌన్ ప్లానింగ్ అధికారులు తొలగించారు.మెట్రో స్టేషన్ నుండి మొదలు బీహెచ్ఈఎల్ చౌరస్తా వరకు రోడ్లను ఆక్రమించి డబ్బాలు, ఇతర నిర్మాణాలు చేపట్టి వ్యాపారాలు నిర్వహిస్తున్నట్లు గుర్తించిన జీహెచ్ఎంసీ అధికారులు,మియాపూర్ ట్రాఫిక్ పోలీసులు బుధవారం తొలగింపు ప్రక్రియను చేపట్టారు. మిగతా 2లో

# కమర్షియల్ నిర్మాణం

- రెసిడెన్షియల్ అనుమతి
- అనుమతులు మూడంతస్తులకు నిర్మించింది 6 అంతస్తులు
- ఎన్ఓసీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు
- రెసిడెన్షియల్ నిర్మాణానికి హెూటల్ ట్రేడ్ లైసెన్స్
- భారీగా దోచుకున్న టౌన్ ప్లానింగ్



కుత్బుల్లాపూర్, ఫిబ్రవరి 12 ( మేజర్ న్యూస్) నిజాంపేట్ కార్పొరేషన్ లో లంచాల రాజ్యం నడు స్తుంది. అడిగే వాడు లేడన్న బరితెగింపు తో విచ్చల విడిగా అక్రమ నిర్మాణాలు చోటుచేసు కుం టున్నాయి. ప్రర్య వేక్షిం చాల్సిన అది ,కారులు దోచు కుని కిమ్మన కపోవడంతో నిజాంపేట్ కార్పొరేషన్ లో ఇష్టారాజ్యంగా అక్రమ నిర్మాణాలు జరుగుతున్నాయి. మిగతా 2లో

# తాగునీరు వృథా..

హయత్ నగర్, మేజర్ న్యూస్ః రోజురోజుకూ పెరుగుతున్న ఉష్ణోగ్రతల తో ప్రజలు ఉక్కిరి బిక్కిరి అవుతున్నారు. మిగతా 2లో



# చెరువుల కబ్జా వలనే కాలనీలకు ముంపు సమస్య



## -మధు యాష్కి గౌడ్

కర్మన్ ఘాట్ ,మేజర్ న్యూస్ :అసంపూర్తిగా నిలిచిపోయిన వరద నీటి కాల్వ పనులను పూర్తిచేసే విధంగా కృషి చేస్తానని తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ ప్రచార కమిటీ చైర్మన్ మధు యాష్ కి గౌడ్ అన్నారు. హస్తినాపురం డివిజన్ కార్పొరేటర్ బానోతు సుజాత నాయక్ తో కలిసి డివిజన్ పరిధిలోని వందన పూరి కాలనీలో అసంపూర్తిగా నిలిచిపోయిన వరద నీటి కాల్వ పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా మధు యాష్ కి గౌడ్ మాట్లాడుతూ చాపల చెరువును గత పాలకులు ఆక్రమించుకొని సామాన్య ప్రజలకు అమ్ముకున్నారని ఆ ప్రాంతంలో వసతులు లేక వర్షాలు వచ్చినప్పుడు కాలనీ మునిగిపోతుందని ఆయన ఆరోపించారు. కాలనీవాసులు ఎదుర్కొంటున్న సమస్యలను త్వరలో పరిష్కరిస్తానని తెలిపారు. పనులను సక్రమంగా చేపట్టకపోవడం వల్ల వర్షం వచ్చిందంటే కాలనీవాసులు అనేక ఇబ్బందులకు గురవుతున్నారని, విషయం తెలుసుకొని ప్రాంతాన్ని పరిశీలించేందుకు వచ్చినట్లు తెలిపారు. వెంటనే ఇట్టి సమస్యను ఎల్బీనగర్ జోనల్ కమిషనర్ దృష్టికి తీసుకువెళ్లి వర్షాకాలం నాటికి వరదనీటి కాలువ పనులు పూర్తి అయ్యే విధంగా కృషి చేస్తానని తెలిపారు. అవసరమైతే ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువెళ్లి సమస్యను పరిష్కరించనున్నట్లు తెలిపారు. మిగతా 2లో

## అవకాశాలను సద్వినియోగం చేసుకుని

# మెరుగైన ఫలితాలను సాధించాలి

## -జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః నిర్దేశించుకున్న లక్ష్యానికి అనుగుణంగా కష్టపడి చదివినప్పుడే అనుకున్న ఫలితాలను సాధించవచ్చని హైదరాబాద్ జిల్లా కలెక్టరు అనుదీప్ దురిశెట్టి అన్నారు. బుధవారం సికింద్రాబాద్ ప్రభుత్వ ఏస్సీ కళాశాల బాలికల వస్పృతి గృహంను ఆయన ఆకస్మికంగా సందర్శించారు. వసతి గృహంలోని వంట గదిని,పరిసరాలను ఆయన స్వయంగా పరిశీలించారు. వసతి గృహంలో ఏమైనా సమస్యలు ఉన్నాయో,పుస్తకాలు, మ్యాట్రెస్ తగినన్ని ఉన్నాయా, వసతి గృహంలో ప్రతి రోజు దినపత్రికలు వస్తున్నాయా అని అడిగి తెలుసుకున్నారు. అనంతరం విద్యార్థినులతో జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సుదూర ప్రాంతాలనుంచి తల్లిదండ్రులను వడిచి సవతి గృంలో ఉండి చదువుకుంటున్నారని ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకుని, లక్ష్యంను నిర్దేశించుకుని పట్టుదల బాగా చదివి ఉన్నత స్థానాల్లో నిలబడి ఇతరులకు స్ఫూర్తిగా నిలవాలని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఏస్సీ వెల్ఫేర్ డిప్యూటీ డైరెక్టర్ కోటాజీ,సికింద్రాబాద్ డివిజన్ ఆర్డీవో పి. సాయిరాం,ఏ.ఎస్.డబ్ల్యు. మోహన్,హాస్టల్ వార్డెన్ మనోహర,విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.


# బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లను కల్పించాలి

- పార్టీపరంగా కల్పించే 42 శాతం రిజర్వేషన్లు వద్దు
- సుప్రీంకోర్టు తీర్పును సాకుగా చూపవద్దు
- అసెంబ్లీలో చట్టం చేస్తే కాపాడుకుంటాం
- అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేయాలి
- 18న కలెక్టరేట్లు, ఎమ్మార్వో, ఆర్డీవో కార్యాలయాల ముట్టడి
- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు ఆర్ కృష్ణయ్య వెల్లడి

వివరాలు 2లో



# కమర్షియల్ నిర్మాణం


TS-bPASS

OFFICE OF THE NIZAMPET MUNICIPAL CORPORATION
MEDCHAL - MALKAJGIRI DISTRICT

TS-bPASS - BUILDING PERMIT ORDER U/S.174(2) OF TELANGANA MUNICIPALITIES ACT 2019
(WITH MORTGAGE) 239.2 Sq.Yds (200 Sq.Mts) to 598 Sq.Yds (500 Sq. Mts)

To,
Sri. NADENDLA SURESH BABU
S/o NADENDLA KOTESWARA RAO
BLOCK B, FLAT NO.1006, BHAVYAS
TULASIVANAM, NAVODAYA COLONY,
KUKATPALLY, HYDERABAD.

Application No / Permit No: 273020/NZPT/0086/2023
Date: 16-03-2023

Sir/Madam
Sub:- Nizampet Municipal Corporation, Medchal - Malkajgiri District - Permission for construction of individual Residential Building in 222.96 Sq.Mtrs (266.66 Sq.Yds) consisting of Stilt For Parking + 3 Upper Floor situated at Plot No: 292, Locality: BACHUPALLY, Survey No: 155/PART, 162, 163, 164 & 165 PART, Bachupally(V), Bachupally(M), Nizampet Municipal Corporation, Medchal - Malkajgiri(Dist). Building Permit Order - Issued - Reg

Ref: 1. Your Application 273020/NZPT/0086/2023, dated: 16-03-2023
2. G.O.Ms.No.168, MA & UD dt.07-04-2012.
3. G.O.Ms.No.7, MA & UD, dt.05-01-2016.
4. G.O.Ms.No. 62 MA & UD, dt. 21.03.2020.

Your application for individual residential building permission submitted in the reference cited has been sanctioned based on the self-certification given by you as detailed below and subject to conditions mentioned therein

| | | |
|---|---|---|
| A | APPLICANT DETAILS | |
| 1 | Name | Sri. NADENDLA SURESH BABU |
| B | PLOT DETAILS | |
| 1 | Plot No | 292 |
| 2 | Survey No | 155/PART, 162, 163, 164 & 165 PART |
| 3 | LRS APPLIED IN 2019-2020 | C/NZMC/003298/2020 |
| 4 | Street/Road | N/A |
| 5 | Village Name | Bachupally |
| 6 | Town / City | Nizampet Municipal |
| 7 | Mandal | Bachupally |
| 8 | District | Medchal - Malkajgiri |
| C | DETAILS OF PERMISSION SANCTIONED | |
| 1 | Extent of Plot | 222.96 Sq.Mtrs (266.66 Sq.Yds) |
| 2 | Road affected area | 0 Sq. Yards |
| 3 | Net Plot Area | 266.66 Sq. Yards |
| 4 | Height | 9 Mts |
| 5 | Setbacks | |

**మొదటిపేజీ తరువాయి...** కార్పొరేషన్ పరిధి ప్రగతీనగర్ సర్వేనెంబర్ 162,163, 164,165/%p%, పేరుతో ప్లాట్ నెంబర్ 292 లో మున్సిపల్ కార్పొరేషన్ ఇన్స్టంట్ అనుమతులు (273020/NZPT%/0086/2023) జారీ చేశారు. సంబంధిత నిర్మాణానికి కేవలం స్టిల్ట్ ప్లస్ 3 రెసిడెన్షియల్ భవన నిర్మాణానికి కార్పొరేషన్ అనుమతులు జారీచేసింది. నిబంధనల ప్రకారం స్టీల్ట్ ప్లస్ 3 అంతస్తులు మాత్రమే నిర్మించాల్సి ఉండగా నిర్మాణ దారుడు ఏకంగా స్టీల్ట్ ప్లస్ 5 ఆ పై రేకుల షెడ్డుతో 6వ అంతస్తు కూడా నిర్మాణం పూర్తి చేశాడు. నిబంధనలు పూర్తిగా ఉల్లంఘించి ఏకంగా 6 అంతస్తుల భవనం నిర్మించాడు.

లిరెసిడెన్షియల్ అనుమతుల తో కమర్షియల్ నిర్మాణంలి నిజాంపేట్ మున్సిపల్ అధికారులు (273020/%NZPT%/0086/2023) నిర్మాణానికి

మున్సిపల్ అధికారులు స్టీల్ట్ ప్లస్ 3 అంతస్తులు మాత్రమే అనుమతి ఇవ్వగా నిర్మాణ దారుడు ఏకంగా స్టీల్ట్ ప్లస్ 5 ఆ పై రేకుల షెడ్డుతో 6వ అంతస్తు కూడా నిర్మాణం పూర్తి చేశాడు. అది కూడా కమర్షియల్ నిర్మాణం చేశాడు. నిబంధనలకు ప్రకారం తీసుకున్న అనుమతికి గాను

48 sq yard మార్టిగేజ్ చేశాడు. నిబంధనల ప్రకారం భవన నిర్మాణాన్ని పరిశీలించాకే మున్సిపల్ టౌన్ ప్లానింగ్ అధికారులు ఎన్ఓసీ జారీ చేయాల్సి ఉంటుంది. సదరు భవన నిర్మాణ దారుడి నుండి టౌన్ ప్లానింగ్ చైన్ మేన్లు, న్యాక్ ఇంజినీర్లు, సెక్షన్ అధికారిని, ఏసిపి భారీగా దోచుకునీ ఎన్ వో సీ జారీ చేసేందుకు రంగం సిద్ధం చేసినట్లు తెలుస్తుంది.



**ఎన్ ఓ సీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు**

మున్సిపల్ ఆక్ట్ 2019 ప్రకారం నిర్మాణ భవనానికి ఎన్ ఓ సీ లేకుండా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేయడానికి వీలులేదు. కానీ ప్రగతి నగర్ విద్యుత్ సెక్షన్ అధికారి అందిన కాడికి దోచుకుని ఎలాంటి ఎన్ వో సీ లేకుండానే విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ చేయడం జరిగింది. రెసిడెన్షియల్ నిర్మాణ అనుమతులు ఉండటం కారణంగా రెసిడెన్షియల్ కోటాలో విద్యుత్ ట్రాన్స్ఫార్మర్ మంజూరు చేశారు. బిల్డింగ్ ఆకుపెన్సి%చీూజ% వచ్చేవరకు విద్యుత్ సప్లై కానీ మరియు విద్యుత్ మీటర్లు కానీ మంజూరు చేయరాదు, నిబంధనలకు విరుద్ధంగా విద్యుత్ ట్రాన్స్ఫార్మర్లు ప్యానెల్ బోర్డు ఏర్పాటు చేసిన ఏ ఈ పై చర్యలు తీసుకోవాలని సర్వత్రా డిమాండ్ చేస్తున్నారు.

## మియాపూర్‌లో
# ఫుట్ పాత్ ఆక్రమణలు తొలగింపు



**మొదటిపేజీ తరువాయి...** మెట్రో విస్తరణలో భాగంగా రోడ్డు ఇరువైపులా తొలగింపులు చర్యలు చేపట్టారు. రోడ్డుపై వ్యాపారాలు చేస్తున్న వారి డబ్బాలు, తోపుడు బండ్లను జీహెచ్ఎంసీ సిబ్బంది తొలగించారు.రోడ్డుకు ఇరువైపులా ఉన్న ఈ ఆక్రమణలను తొలగించి ట్రాఫిక్‌కు అంతరాయం లేకుండా చేయనున్నారు. సర్కిల్ పరిధిలోని మియాపూర్ మెట్రో స్టేషన్ నుంచి లింగంపల్లి చౌరస్తా వరకు ఆక్రమణల తొలగింపు వారం రోజులపాటు కొనసాగించనున్నట్లు చందానగర్ సర్కిల్ ఉప కమిషనర్ మోహన్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో చందానగర్ టౌన్ ప్లానింగ్, శానిటేషన్ సిబ్బంది, లా అండ్ ఆర్డర్, ట్రాఫిక్ పోలీసులు పాల్గొన్నారు.

# తాగునీరు వృథా..



**మొదటిపేజీ తరువాయి...** పట్టణ శివారులో ఇప్పటికే నీటి సరఫరా సరిగాలేక ప్రజలు నానా అవస్థలు పడుతున్నారు. మరోవైపు మిషన్ భగీరథ తాగునీరు రోడ్లపై వృథాగా పోతున్నా సంబంధిత శాఖ అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యంతో నీరు రోడ్డుపాలవుతోంది. హయత్ నగర్ డివిజన్ పరిధిలోని కుంట్లూర్ రోడ్డు గుండా వెళ్తుండగా, వైజంక్షన్ వద్ద తాగునీటి పైప్‌లైన్ పగిలి నెలలు గడుస్తున్నా అధికారులు మాత్రం తమకేమీ పట్టనట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇదే రోడ్డులో ఉన్న హనుమాన్ ఆలయం ముందు కూడా ఇదే పరిస్థితి దాపురించింది. అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు స్పందించి సమస్యను పరిష్కరించాలని ప్రజలు కోరుతున్నారు.

# బీసీలకు 42 శాతం చట్టబద్ధ రిజర్వేషన్లను కల్పించాలి

హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీల 42% రిజర్వేషన్లను చట్టపరంగా కల్పించాలి తప్ప, పార్టీ పరంగా కల్పిస్తామన్న ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటలను ఖండిస్తున్నామని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు, ఎంపీ ఆర్ కృష్ణయ్య ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం బషీర్బాగ్ ప్రెస్ క్లబ్లో నిరుద్యోగ జేఏసీ అధ్యక్షుడు నీల వెంకటేష్ అధ్యక్షతన జరిగిన బీసీ నేతల సమావేశానికి ఆర్ కృష్ణయ్య ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. బీసీ భవన్లో 14 బీసీ సంఘాలు 30 కుల సంఘాలతో కలిసి రిజర్వేషన్లపై చర్చించామని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీ మేరకు, కామారెడ్డి డిక్లరేషన్ ప్రకారం స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించాల్సిందేనని నొక్కి చెప్పారు. గత సుప్రీంకోర్టు తీర్పును చాకుగా చూపుతూ రిజర్వేషన్లకు మొండి చేయి చూపుతామంటే సహించమని అన్నారు. అగ్రకులాల ఈడబ్ల్యూఎస్ 10% రిజర్వేషన్లకు లేని ఇబ్బందులు, బీసీలకు ఎందుకని ప్రశ్నించారు. తమిళనాడు రాష్ట్రం మాదిరి పెంచిన రిజర్వేషన్లను 9 వ షెడ్యూల్లో పెట్టవచ్చునని గుర్తు చేశారు. గతంలో సుప్రీంకోర్టు జనాభా లెక్కలు, ఇతర వివరాలు న్యాయబద్ధంగా ఉంటే జనాభా ప్రకారం రిజర్వేషన్లు పెంచుకోవచ్చునని చెప్పిన విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలన్నారు. రిజర్వేషన్లకు అసెంబ్లీలో చట్టం చేస్తే, తాము కాపాడుకుంటామని అన్నారు. సీఎం అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి అన్ని పార్టీల నిర్ణయాలు తెలుసుకోవాలని విజ్ఞప్తి చేశారు. బీసీలకు అన్యాయం చేయ తలపెడితే , ప్రభుత్వం అంతు చూస్తామని హెచ్చరించారు. ఈనెల 18న అన్ని జిల్లాల్లోని కలెక్టరేట్లు, ఎమ్మార్వో ,ఆర్డీవో, కార్యాలయాల ముట్టడి, ధర్నాలు, నిరసన దీక్షలు చేపట్టాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో బీసీ నేతలు గోరిగ మల్లేష్, వేముల రామకృష్ణ, నందగోపాల్, మోడీ రాందేవ్, శివ, రవి యాదవ్, జయంతి గౌడ్, కీర్తి లతా , శివకుమార్, ఉదయ్, బాలస్వామి తదితరులు పాల్గొన్నారు.

# మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలి..

## మేయర్ గద్వాల విజయలక్ష్మికి కార్పొరేటర్ ఉప్పలపాటి వినతి



మియాపూర్,మేజర్ న్యూస్ : మియాపూర్ డివిజన్ అభివృద్ధికి సహకరించాలని నగర మేయర్ గద్వాల విజయలక్ష్మిని మంగళవారం మియాపూర్ డివిజన్ కార్పొరేటర్ మర్యాదపూర్వకంగా కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మియాపూర్ డివిజన్ లో కాలనీలు విస్తరిస్తున్నందున డ్రైనేజీ, తాగునీటి విస్తరణ ,వీధి దీపాల ఏర్పాటు, సౌకర్యవంతమైన రహదారుల నిర్మాణం పరంగా సహకరించాలని కోరారు. శేరిలింగపల్లి నియోజకవర్గంలో పీఏసీ ఛైర్మెన్,ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ సహకారంతో మియాపూర్ డివిజన్ ను ఆదర్శంగా తీర్చిదిద్ది ప్రజలకు మెరుగైన మౌలిక వసతులు కల్పించే లక్ష్యంతో ముందుకు సాగుతున్నట్లు కార్పొరేటర్ ఉప్పలపాటి శ్రీకాంత్ మేయర్ గద్వాల విజయలక్ష్మి తెలిపారు.

# స్వయం ఉపాధి వైపు యువత అడుగులు వేయాలి : ధనరాజు యాదవ్

నిజాంపేట్ మేజర్ న్యూస్ : స్వయం ఉపాధి మార్గం ఎంచుకుని 10 మందికి ఉపాధి కల్పించే దిశగా అడుగులు వేయడం అభినం దనీయమని మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజు యాదవ్ అన్నారు. బుధవారం నిజాంపేట్ మునిసిపల్ కార్పొరేషన్ పరిధిలో నిజాంపేట్ సుజై కమర్షియల్ కాంప్లెక్స్, పవన్ కుమార్ కంటిమహంతి ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ ను మాజీ డిప్యూటీ మేయర్ ధనరాజ్ యాదవ్, మాజీ కార్పొరేటర్లు రఘూవేంద్ర రావు, కోలన్ వీరేందర్ రెడ్డి, ఆగం పాండుతో కలిసి ప్రారంభించారు. అనంతరం హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యజమానులు ముఖ్య అతిథులను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా మాజీ డిప్యూటీ మేయర్ మాట్లా డుతూ యువత ఉద్యో గాన్వేషణ కాకుండా సొంత వ్యాపారాలు స్థాపించే విధంగా అభివృద్ధి చెందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నిజాంపేట్ అష్టలక్ష్మి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయ కమిటీ సభ్యులు జి. విష్ణువర్ధన్ రావు, పి.రాంబాబు, సిహెచ్ లింగయ్య, యువ నాయకులు బాలు హ్యాపీ హంప్టీస్ ప్లే జోన్ యజమానులు పవన్ కుమార్ కంటిమహంతి వారి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



# చెరువుల కబ్జా వలనే కాలనీలకు ముంపు సమస్య



**మొదటిపేజీ తరువాయి...** దీంతోపాటు రెడ్డి కాలనీ తదితర ప్రాంతాల్లో పాదయాత్ర నిర్వహిస్తూ ఆ ప్రాంత వాసులు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రెడ్డి కాలనీలో జిహెచ్ఎంసి నిధులు 10 లక్షల 50 వేల తో ఏర్పాటు చేసిన ఓపెన్ జిమ్ ను కార్పొరేటర్ ప్రారంభించిన ఓపెన్ జిమ్ ను మధు యాష్ కి గౌడ్ పరిశీలించారు. ప్రజలు ఆరోగ్య వంతంగా ఉండేందుకు ఓపెన్ జిమ్ము ఎంతో ఉపయోగపడతాయి అన్నారు. ఎల్బీనగర్ నియోజకవర్గం అన్ని విధాలుగా అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వనస్థలిపురం కార్పొరేటర్ రాగుల వెంకటేశ్వర రెడ్డి, హస్తినాపురం, చెంపపేట కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు శశిధర్ రెడ్డి, శ్రీపాల్ రెడ్డి ,పిసిసి కార్యదర్శి గజ్జి భాస్కర్ యాదవ్, కాంగ్రెస్ నాయకులు గోపిరెడ్డి చంద్రశేఖర్ రెడ్డి, పాశం అశోక్ గౌడ్, శ్రీనివాస్ గౌడ్, చంద్రశేఖర్ నేత, లింగాల కిషోర్ గౌడ్, బుడ్డా సత్యనారాయణ, లత, మమత మల్లేష్ గౌడ్, శానీర్, సాయిరాం రెడ్డి ,విజయభాస్కర్ రెడ్డి దుర్గారెడ్డి ,రెడ్డి కాలనీ అధ్యక్షులు వెంకటరెడ్డి, రాజి రెడ్డి, తోకటి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE
HON'BLE VTII PRINCIPAL
JUNIOR CIVIL JUDGE-CITY
CIVIL COURT AT HYDERABAD.
O.S. No. 517 OF 2025
BETWEEN:
ASHOK SURANA & others
... Plaintiffs
AND
1. The Tahsildar, Ameerpet Mandal, Hyderabad.
2. All concerned.
... Defendants
To,
All Concerned. ...Defendant No.2
Please take notice that the above named Plaintiffs filed a suit for Declaration to declare the Plaintiffs are the legal heirs of Late Khivraj Surana and Late Manik surana and the same is stand posted to 12-03-2025, if anybody having any objection in the above suit, appear at 10:30 a.m. before this Hon'ble Court in person or by an Advocate, failing which the Hon'ble Court will proceed with the matter as per the law.
//By order of the Hon'ble Court//
M/s Mohammed zakiuddin
Advocate,
Office at: Ground Floor,
SRT-6, Shahnawaz Apt,
Sanathnagar, Hyderabad - 18, TS,
Cell: 9849292137

# అనారోగ్యంతో..మల్కాజిగిరి శానిటరీ సూపర్ వైజర్ నాగరాజు మృతి

### ఘన నివాళులర్పించిన మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి శానిటరీ సూపర్ వైజర్ గా విధులు నిర్వహి స్తున్న నాగరాజు బుధవారం ఉదయం 8 గంటలకు తుది శ్వాస విడిచారు.ఆయనకు భార్య, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. 2012 నుంచి, ఇప్పటి వరకూ వరుసగా 13 ఏళ్ళుగా ఆయన మల్కాజిగిరి సర్కిల్ కార్యాలయం లో శానిటరీ సూపర్ వైజర్ గా పని చేస్తున్నా రు. గత కొంత కాలంగా ఆయన అనారోగ్యం తో బాధపడుతున్నారు. బ్రెయిన్ సంబంధిత సమస్యలతో ఇబ్బందులు పడుతున్నట్ల సమాచారం. దీనికి తోడు తీవ్ర పని ఒత్తిడితో ఆయన మరింత అస్వస్థతకు గురైనారు. గత 2 నెలల క్రితం నాగరాజు వైద్య పరీక్షలు చేయించుకోగా, బ్రెయిన్ లో బ్లడ్ క్లాట్ అవుతోందని, తన ఆరోగ్యం బాగా చూసుకో వాలని వైద్యులు ఆయనకు సూచించారు. అప్పటి నుంచి మందులు తీసుకుంటున్న ప్పటికీ తన ఆరోగ్యం పట్ల అశ్రద్ధ చూపినట్లు తెలుస్తోంది. మంగళవారం రాత్రి అల్వాల్ లోని తన నివాసంలోనే నిద్రపోయిన ఆయన బుధవారం ఉదయం 8 గంటలైనా లేవక పోవడంతో కుటుంబ సభ్యులు తట్టి లేపినా ఫలితం లేకుండా పోయింది. నాగరాజు నిద్రలోనే కన్నుమూశారని వారి కుటుంబ సభ్యులు కన్నీరు మున్నీరైనారు. ఆయన మరణవార్త తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, జీహెచ్ ఎంసీ సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్, మల్కాజిగిరి సర్కిల్ ఉప కమిషనర్ జి.రాజు,ఏఎంఓ హెచ్ డాక్టర్ కె.మంజుల దయానంద్, శానిటరీ సూపర్ వైజర్ శ్రీనివాస్, సిబ్బంది మృతదేహాన్ని సందర్శించి పూల మాలలతో ఘనంగా నివాళులర్పించారు. గురువారం జరగనున్న అంత్యక్రియల నిమి త్తం మృతదేహాన్ని, మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ కు తరలించారు.



**అంత్యక్రియలకు రూ 50 వేలు ఆర్థిక సహాయం...**

నాగరాజు మరణవార్త తెలుసుకున్న మల్కాజిగిరి మాజీ ఎమ్మెల్యే మైనంపల్లి హన్మంతరావు, అల్వాల్ లోని ఆయన నివాసానికి వెళ్ళి పార్థివ దేహానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా మృతుని కుటుంబీకులను పరా మర్శించి తన ప్రగాఢ సంతాపం తెలియజే శారు. దహన సంస్కారాల నిమిత్తం రూ 50 వేలు ఆర్థిక సహాయం అందించారు. నివాళు లర్పించిన వారిలో ఆనంద్ బాగ్ డివిజన్ కార్పోరేటర్ వై.ప్రేమ్ కుమార్, కాంగ్రెస్ నాయకులు జీవన్ వీ సతీష్ కుమార్, లక్ష్మీకాంత రెడ్డి ఉన్నారు.

# విద్యార్థులు కష్టపడి చదివితే ఉజ్వల భవిష్యత్తు.. గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు

### ఉత్సాహంగా సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుక



కూకట్ పల్లి మేజర్ న్యూస్, విద్యార్థులు కష్టపడి చదివితే జీవితంలో ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల చైర్మన్ గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు అన్నారు. కూకట్ పల్లి సర్కిల్ పరిధిలోని అశోక గార్డెన్ లో సిద్ధార్థ డిగ్రీ అండ్ పీజీ కళాశాల ఫ్రెషర్స్ డే వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు ఆటపాటలతో కార్యక్రమం ఉత్సవంగా సాగింది. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గొట్టిముక్కల పెద్ద భాస్కరరావు హాజరై మాట్లాడారు. విద్యార్థులు ఉజ్వల భవిష్యత్తు పొందే దిశగా కృషి చేయాలని, లక్ష్యాలను నిర్దేశించుకుంటూ వాటికి అనుగుణంగా కష్టపడాలని సూచించారు. అంతకుముందు ప్రెషర్ డే సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు సాంప్రదాయ మోడరన్ దుస్తుల్లో హాజరయ్యారు. పలువురు విద్యార్థులు చేసిన నృత్య ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో రిజిస్టర్ జ్యుడిషియల్ కోర్ట్ తిరుమల రావు, కళాశాల ఉపాధ్యక్షులు, డైరెక్టర్స్ ఈ. మధు సూదన్ రావు, అరవింద్ రావు కళాశాల ప్రిన్సిపల్స్ ఏ. పద్మప్రియ, ఎన్ చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# విప్లవాత్మక కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీ అభివృద్ధికి ఐఐటి - మద్రాస్‌తో ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ భాగస్వామ్యం

- పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా ఎస్.ఈ.ఐ.ఎల్. ఎనర్జీ కీలక ముందడుగు
- విప్లవాత్మక పరిశోధన కోసం రూ. 71 లక్షల నిధుల కేటాయింపు

హైదరాబాద్, మేజర్‌న్యూస్: భారతదేశంలో అతిపెద్ద స్వతంత్ర విద్యుత్ ఉత్పత్తిదారులలో ఒకటైన ఎస్. ఈ. ఐ. ఎల్. ఎనర్జీ ఇండియా లిమిటెడ్ పర్యావరణ పరిరక్షణ చర్యలో భాగంగా ఒక కీలక ముందడుగు వేసింది. ఒక సంచలనాత్మక కార్బన్ (2) క్యాప్చర్ టెక్నాలజీని (బొగ్గు పులుసు వాయువును సంగ్రహించే సాంకేతికత) అభివృద్ధి చేయడానికి ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ తో చేతులు కలిపింది. ఈ వినూత్న ప్రాజెక్ట్. కార్బన్ క్యాప్చర్ సామర్థ్యాన్ని గణనీయంగా పెంచే పేటెంట్ (-మద్రాస్) కలిగిన కీమోజెల్ అనే నానోపార్టికల్-ఆధారిత ద్రావకాన్ని ఇప్పటికే సృష్టించింది. ఇప్పుడు క్షేత్ర స్థాయిలో కీమోజెల్ పనితీరును పరీక్షించెందుకు ఒక పైలట్ ప్రాజెక్ట్‌కు శ్రీకారం చుట్టింది. ఈ విప్లవాత్మక పరిశోధనకు మద్దతుగా తన కార్పొరేట్ సామాజిక బాధ్యతలో భాగంగా రూ. 71 లక్షల నిధులు సమకూర్చుతోంది.

ఈ సందర్భంగా కంపెనీ సీఈవో రాఘవ్ త్రివేది మాట్లాడుతూ ఈ ప్రాజెక్ట్‌లో -మద్రాస్‌తో భాగస్వామి కావడం మాకు గర్వకారణం. ఈ భాగస్వామ్యానికి పారిశ్రామిక కార్బన్ క్యాప్చర్ ప్రక్రియలను మార్చగల సామర్థ్యం ఉంది. ఈ సాంకేతికతను తదుపరి స్థాయికి తీసుకెళ్లడానికి మేము సంతోషిస్తున్నాము. కర్బన ఉద్గారాలు తగ్గించాలన్న మా సంకల్పానికి, స్థిరమైన భవిష్యత్ సాధన విషయంలో మా నిబద్ధతకు ఈ ప్రాజెక్ట్ ఒక నిదర్శనం అని ఆయన పేర్కొన్నారు. కీమోజెల్ అనేది ఒక అమైనో ఉత్పన్న మైక్రోజెలేటెడ్ ద్రావకం. సాంప్రదాయ అమైన్-ఆధారిత పరిష్కారాలతో పోలిస్తే ఇది ల్యాబ్ పరీక్షలలో మెరుగైన పనితీరును ప్రదర్శించింది. ఇది అధిక కార్బన్ క్యాప్చర్ రేట్లు, అధిక ఆపరేటింగ్ ఉష్ణోగ్రతల వద్ద మెరుగైన పునరుత్పత్తి సామర్థ్యం, మెరుగైన 2 టాలరెన్స్‌తో సాంప్రదాయ అమైన్-ఆధారిత ద్రావకాలను అధిగమిస్తుంది. ఐఐటి మద్రాస్‌కు చెందిన ప్రొఫెసర్ జితేంద్ర సాంగ్వాయి నేతృత్వంలోని డిపార్ట్‌మెంట్ ఆఫ్ కెమికల్ ఇంజినీరింగ్ బృందం, అతని రీసెర్చ్ స్కాలర్ యోగేంద్ర కుమార్‌తో కలిసి కార్బన్




క్యాప్చర్ కోసం కొత్త పద్ధతులను అభివృద్ధి చేయడానికి భాగస్వామ్యం కలిగి ఉంది. బొగ్గు ఆధారిత పవర్ ప్లాంట్ చిమ్నీల నుండి వెలువడే బొగ్గు పులుసు వాయువును సంగ్రహించుట సులభతరం చేయడానికి ప్రొఫెసర్ సాంగ్వై ఒక పైలట్ ప్లాంట్ ఏర్పాటు చేసారు. ప్రొ. సాంగ్వాయి ప్రకారం పరివర్తనను సాధించడానికి పారిశ్రామిక సమూహాలను డీకార్బనైజ్ చేయడం చాలా కీలకం. పెద్ద-స్థాయి, పరిశ్రమ-ఆధారిత కార్బన్ క్యాప్చర్ మరియు సీక్వెస్ట్రేషన్ టెక్నాలజీ లేకుండా దీనిని సాధించలేము. ఈ పైలట్ ప్రాజెక్ట్ ద్వారా... వాస్తవిక పారిశ్రామిక పరిస్థితులలో స్థాపించబడిన ప్రమాణాలకు అనుగుణంగా కీమోజెల్ సాంకేతికత యొక్క పనితీరును అధ్యయనం చేయడం లక్ష్యంగా పెట్టుకున్నామని యోగేంద్ర కుమార్ తెలిపారు. గ్రీన్‌హౌస్ వాయు ఉద్గారాలను తగ్గించడానికి, వాతావరణ మార్పుల కట్టడికి ప్రపంచ ప్రయత్నంలో కీలకమైన, మరింత సమర్థవంతమైన కార్బన్ క్యాప్చర్ టెక్నాలజీల అభివృద్ధికి ఈ పరిశోధనలో పురోగతి గణనీయమైన ప్రభావం చూపనుంది. స్థిరమైన భవిష్యత్తుకు మద్దతుగా ఈ సాంకేతికతను మరింత అభివృద్ధి చేయడానికి, అమలు చేయడానికి ఎనర్జీ, మద్రాస్ కట్టుబడి ఉన్నాయి.

# ప్రైవేట్ ఆసుపత్రి క్యాంటీన్ ఉద్యోగి కుమారుడు లోకేష్ సీఏ పరీక్షల్లో విజయం సాధించి ఇన్ఫోసిస్‌లో కొలువు



సోమాజిగూడ/మేజర్ న్యూస్: ఏ లోకేష్ నీ ప్రశంసించిన మేయర్ గద్వాల విజయలక్ష్మి బంజారాహిల్స్ డివిజన్‌లోని ప్రేమ్ నగర్ బస్తీకి చెందిన దొండ మని లక్ష్మప్ప, ప్రైవేట్ ఆసుపత్రి క్యాంటీన్‌లో చిన్న ఉద్యోగిగా పనిచేస్తూ, తన కుటుంబాన్ని అద్దె ఇంట్లో పోషిస్తున్నారు. భార్య, ఇద్దరు పిల్లలతో కలిసి జీవిస్తున్న ఆయన, తన పిల్లలు భవిష్యత్తులో కష్టాలు పడకూడదని కృషి చేసి, వారికి మంచి విద్యను అందించారు.లక్ష్మప్ప కుమారుడు దొండ మని లోకేష్, తల్లిదండ్రుల కష్టాలను గమనించి, పట్టుదలతో చదివి, అత్యంత కష్టమైన చార్టర్డ్ అకౌంటెంట్ (సీఏ) పరీక్షలను విజయవంతంగా పూర్తి చేసి, 2025 ఫిబ్రవరి 6న సర్టిఫికెట్ పొందాడు. లోకేష్‌కు ఇన్ఫోసిస్ సహా పలు ప్రైవేట్ సంస్థల నుండి ఆఫర్ లెటర్లు వచ్చిన లోకేష్ మాత్రం ఇన్ఫోసిస్‌లో చేరాలని నిర్ణయించి, ఉద్యోగంలో చేరాడు.ఈ సందర్భంగా ప్రేమ్ నగర్ బస్తీ ప్రధాన కార్యదర్శి కొండ భగవాన్ దాస్, మేయర్ గద్వాల విజయలక్ష్మి కి ఈ విషయాన్ని తెలియజేయగా, ఆమె ముందుగా లోకేష్ తల్లిదండ్రులను సన్మానించి, విద్యార్థి లోకేష్‌ను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ప్రేమ్ నగర్ బస్తీ కమిటీ ప్రధాన కార్యదర్శి కె. భగవాన్ దాస్, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.లోకేష్ సాధించిన విజయంతో అతని కృషి, పట్టుదల యువతకు ప్రేరణగా నిలుస్తాయనీ మేయర్ గద్వాల విజయలక్ష్మి అన్నారు.

# భారతదేశంలో మొట్ట మొదటి సారిగా లాంగ్విటీ లాంజ్

### ది ఫ్యూచర్ ఆఫ్ ప్రెసిషన్ హెల్త్ లగ్జరీ వెల్‌నెస్ ప్రారంభించిన ఒమేగా హాస్పిటల్స్




హైదరాబాద్, మేజర్ న్యూస్ (సిటీ ప్రతినిధి): లాంగ్విటీ లాంజ్ అనేది ఖచ్చితత్వంతో కూడిన జన్యుపరమైన ఆరోగ్య స్క్రీనింగ్లకు అంకితమైన సెంటర్. ప్రివెంటివ్ హెల్త్కేర్లో అత్యున్నత ప్రమాణాలను కోరుకునే వ్యక్తుల కోసం రూపొందించబడింది, ఇది ప్రత్యేకమైన హాస్పిటాలిటీ అనుభవంతో అత్యాధునిక వైద్య శాస్త్రాన్ని సజావుగా అనుసంధానిస్తుంది. ఈ మేరకు బుధవారం హైదరాబాద్ గచ్చిబౌలి హాస్పిటల్లో విలేఖరుల సమావేశం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఒమేగా హాస్పిటల్స్ ఫౌండర్ డాక్టర్ మోహన వంశి మాట్లాడుతూ ..ఒమేగా హాస్పిటల్స్ వైద్య విధానంలో అందుబాటులో ఉన్న నూతన టెక్నాలజీ ని అందిపుచ్చుకోవడం లో ఎల్లప్పుడూ ముందుం టుందన్నారు. భారత దేశంలోనే ఇది మొట్ట మొదటిదని తెలిపారు. ఆరోగ్యాన్ని ఆప్టిమైజ్ చేయడమనేది కష్టతరంగా కాకుండా సులభంగా ఉండాలని ఎలైట్ లైఫ్స్టైల్లో ఇతర అంశాల లాగా అధునాతనంగా, వ్యక్తిగతీ కరించబడి ఉండాలనే ఉద్దేశంతో ఇది ప్రారంభించ డం జరిగిందన్నారు.అల్ట్రా-ప్రీమియం,ప్రైవేట్ సెట్టింగ్: ప్రశాంతమైన వాతావరణంలో అత్యాధునిక సదుపాయాలతో వ్యక్తి గోప్యతను పాటిస్తూ పర్సనలైజ్డ్ కేర్ అందించాలనే ఉద్దేశంతో డిజైన్ చేయబడినది స్టేట్ ఆఫ్ ది ఆర్ట్ జెనెటిక్ టెస్టింగ్ : క్యాన్సర్ తీవ్రత ,గుండె ఆరోగ్యం, ముందస్తు వ్యాధి ప్రమాదాల గుర్తింపు , సంతానోత్పత్తి సమస్య ,మెటబోలిక్ హెల్త్ తో పాటు మరిన్ని కీలకమైన ఆరోగ్య కారకాలపై లోతైన అధ్యయనం చేయడం తో పాటు ఖచ్చితమైన డయాగ్నోసిస్ అండ్ ట్రీట్ మెంట్ బీ స్పోక్ వెల్నెస్ : ప్రతి ఒక్కరికి అనుభవజ్ఞులైన జెనెటిక్ స్పెషలిస్ట్ కన్సల్టేషన్ తో పాటు కచ్చితమైన డేటా తో కూడిన హెల్త్ గైడెన్స్ ప్రపంచ స్థాయి లగ్జరీతో పాటు సైంటిఫిక్ ఎక్సెలెన్స్ ని అనుసంధానం చేస్తూ.. ఈ లాంగ్విటీ లాంజ్ ప్రివెంటివ్ హెల్త్కేర్లో సరికొత్త బెంచ్మార్క్ ను సెట్ చేస్తుంది అని తెలిపారు.

### విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నానికి పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదు

కూకట్ పల్లి మేజర్ న్యూస్ :విధుల్లో ఉన్న పోలీసులపై హత్యాయత్నంకు పాల్పడిన నిందితుడికి జీవిత ఖైదీ ఖరారైంది. జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలోని ఎల్లమ్మ బండ సిక్ బస్తీలో సర్దార్ చంకోతి అలియాస్ కరణ్ సింగ్ ఒక హత్య కేసులో నిందితుడు. ఆ హత్య కేసుల్లో నిందితుని పట్టుకునేందుకు 2023 జనవరిలో మాదాపూర్ ఎస్ఓటి కానిస్టేబుల్ రాజు నాయక్, విజయ్ లపై కరణ్ సింగ్ తన వద్ద ఉన్న తల్వార్ తో దాడి చేశాడు. ఈ కేసును అప్పట్లో నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తు సాగించారు. అయితే మంగళవారం 9వ అదనపు స్టేషన్స్ కోర్టు న్యాయమూర్తి హరీష కరణ్ సింగ్ కు జీవిత ఖైది పాటు 35 వేల రూపాయల జరిమానా విధించారు. నిందితునికి శిక్షపడేలా కృషిచేసిన అప్పటి బాలానగర్ ఏసిపి గంగారం, జగద్గిరిగుట్ట సిఐ నరసింహ, ఎస్సై సత్యం, ఏసిపి రైటర్ శివ, కోర్టు కానిస్టేబుల్ శ్రీనివాసు లను ఉన్నత అధికారులు అభినందనలు తెలిపారు.

# వైభవంగా బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు

## ఆకట్టుకున్న చిన్నారుల సాంస్కృతిక ప్రదర్శనలు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్:వనస్థలిపురం హిల్ కాలనీలోని బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు రిథమ్స్ ఆఫ్ జాయ్' పేరిట హరిహర కళాభవన్ లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ బచ్‌పన్ అకాడమిక్స్ రీజినల్ డైరెక్టర్స్ కె. శ్రీకాంత్‌రెడ్డి, శ్రీ మతి కె. రూపారెడ్డి, రీజినల్ ఆపరేషన్స్ అడ్ టెక్నాలజీ డైరెక్టర్ కె. కౌశిక్‌రెడ్డి, రీజినల్ కార్యాలయ బృందం, వనస్థలిపురం బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ ప్రిన్సిపాల్ శ్రీ మతి ఎస్. కల్పవల్లి విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకల కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం శ్రీ కాంత్‌రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులకు చదువుతో పాటు సాంస్కృతిక నిర్వహించడం ద్వారా వారిలో ఉత్సాహంతో పాటు మనోవికాసాన్ని, ఆత్మ విశ్వాసాన్ని పెంచుతాయన్నారు. బచ్‌పన్ విద్యా సంస్థల్లో అత్యుత్తమమైన, నాణ్యతా ప్రమాణాలతో కూడిన విద్యను అందిస్తున్నట్లు తెలిపారు. మారుతున్న విద్యా విధానానికి అనుగుణంగా సుశిక్షితులైన బచ్‌పన్ ఆధ్యాపక బృందం విద్యార్థులను ఉత్తమ పౌరులుగా తీర్చి దిద్దడమే లక్ష్యంగా పని చేస్తున్నారన్నారు. ఈ సందర్భంగా విద్యార్థులు ప్రదర్శించిన అనేక సాంస్కృతిక కార్యక్రమాలు ఆహుతులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. ఈ వార్షికోత్సవ వేడుకల విజయవంతానికి కృషి చేసిన బచ్‌పన్ అకాడమిక్ హైట్స్ పబ్లిక్ స్కూల్ అడ్మిన్ బృందాన్ని, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులను, విద్యార్థినీ, విద్యార్థులను, తల్లిదండ్రులను వారు ప్రశంసించారు.

# రేషన్ కార్డుల దరఖాస్తుల సరళిని పరిశీలించిన కార్పొరేటర్ సామల హేమ



సీతాఫలమండి, మేజర్ న్యూస్: సీతాఫలమండిలోని మీసేవ కేంద్రంలో జరుగుతున్న రేషన్ కార్డు దరకాస్తుల సరళిని కార్పొరేటర్ హేమ పరిశీలించారు. ఈ సందర్భంగా మీసేవ కేంద్రం వారితో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. రేషన్ కార్డులు గతంలో గానీ, ప్రజా పాలనలో దరఖాస్తు పెట్టుకున్నవారు మళ్ళీ అప్లై చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు. అలాగే హెడ్ ఆఫ్ ద ఫ్యామిలీగా మహిళను ఎంచుకుంటారని అన్నారు. అలాగే కొత్తగా పెళ్ళైన వారికి నూతన రేషన్ కార్డు కావాలంటే ఇప్పటికే ఉన్న రేషన్ కార్డులో ఉన్న పేరును తొలగిస్తేనే నూతన రేషన్ కార్డు అప్లికేషన్ కొరకు తమ వెంట ఆధార్ కార్డు, కరెంట్ బిల్లు తీసుకురావాలని సూచించారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ సామల హేమ మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బి.ఆర్.ఎస్. నాయకులు పద్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఖాళీ స్థలాన్ని వినియోగించాలని వినతి



నిజాంపేట్ మేజర్ న్యూస్ : కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలోని నిజాంపేట గ్రామ పరిధిలో గల 334 సర్వే నెంబర్లోని ఖాళీ స్థలాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని కోరుతూ బుధవారం నివాస్ జర్నలిస్ట్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు నిజాంపేట మున్సిపల్ కమిషనర్ ను కోరుతూ వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆ ఖాళీ స్థలంలో గత కొంతకాలంగా అందరం కలిసి వివిధ ఆధ్యాత్మిక, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహిస్తూ వస్తున్నాము. అందులో ప్రధానంగా గణేష్ నవరాత్రి ఉత్సవాలు, దేవి శరన్నవరాత్రులు ఉత్సవాలు, బతుకమ్మ పండుగ, హెల్త్ క్యాంపులు, ఓటర్ నమోదు లాంటి కార్యక్రమాలు ఇలా అనేకం ఈ ప్రాంతంలో చేస్తూ అందరం ఒక పండగ వాతావరణంలో కార్యక్రమాలు జరుపుకుంటున్నామని నివాస్ జర్నలిస్ట్ హౌసింగ్ వెల్ఫేర్ సొసైటీ సభ్యులు తెలియజేసారు. దీనిని కొనసాగించే క్రమంలో స్థానిక శాసనసభ్యులు కేపీ వివేకానందని, స్థానిక పార్లమెంటు సభ్యులు ఈటెల రాజేంద్రని సంప్రదించి ఇక్కడ కమ్యూనిటీ హాల్ తో పాటు ఆధ్యాత్మిక కార్యక్రమాలు నిర్వహించడానికి వెసులుబాటు కల్పించే విధంగా శాశ్వత ప్రాతిపదికన ప్రభుత్వం ద్వారా భూ కేటాయింపు జరపడంతో పాటు భవన నిర్మాణానికి తగిన చర్యలు తీసుకోవలసిందిగా కోరారు. ఈ స్థలంలో కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి మున్సిపల్ కార్పొరేషన్ ద్వారా చర్యలు తీసుకోవాలని కోరారు. ఇందుకుగాను నిధులు మంజూరు కొరకు ఎంపీ, ఎమ్మెల్యేలకు విజ్ఞప్తి చేయడం జరిగిందని, వారు సానుకూలంగా స్పందించి ఎంపీ, ఎమ్మెల్యే నిధులు కేటాయించడానికి అంగీకరించారని, వీటితోపాటు స్థానిక మున్సిపల్ కార్పొరేషన్ తరఫు నుంచి కూడా నిధులను సమకూర్చి మా కాలనీకి కమ్యూనిటీ హాల్, ఇతర అవసరాలకొరకు మున్సిపల్ కార్పొరేషన్ నుండి భవన నిర్మాణం పూర్తి చేసి ఇవ్వగలరని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు తన్నీరు శ్రీనివాస్ వర్కింగ్ ప్రెసిడెంట్ నాగేంద్ర చారి, ఉపాధ్యక్షుడు దేవేందర్ గుప్తా, కమిటీ సలహాదారులు టేకుల సుధాకర్ రెడ్డి, మేకల జీతయ్య, గోవిందరావు, సత్యనారాయణ, రమేష్, పితాని శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి రుణపడి ఉంటాం ..

### రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాదిగ నేతల పాలాభిషేకం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దశాబ్దాల దళిత వర్గీకరణ పోరాటాన్ని గుర్తించి మాదిగ జాతికి అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి తామంతా రుణపడి ఉంటామని మాదిగ మరియు మాదిగ అనుబంధ కులాల ఐక్యవేదిక రాష్ట్ర చైర్మన్ మేడి పాపయ్య మాదిగ అన్నారు. బుధవారం బషీర్బాగ్ జగ్జీవన్ రామ్ విగ్రహం ఎదుట ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి మాదిగ మరియు మాదిగ అనుబంధ కులాల నేతలు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా మేడి పాపయ్య మాదిగ మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొట్టమొదటిసారిగా సుప్రీంకోర్టు తీర్పును అమలుపరిచి, దళిత వర్గీకరణతో దేశానికి మార్గ నిర్దేశం చేశారని కొని ఆడారు. తమకు అండగా నిలిచిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, సబ్ కమిటీ చైర్మన్ ఉత్తమ్ కుమార్ రెడ్డి కో చైర్మన్ దామోదర్ రాజనర్సింహా లకు కృతజ్ఞతలు తెలిపారు. వర్గీకరణ కోసం అమరులైన మాదిగ నేతల త్యాగం వృధా కాలేదని అన్నారు. మాలలు సుప్రీంకోర్టు తీర్పును గౌరవించాలని , నిరాధారమైన ఆరోపణలు చేసి గందరగోళాన్ని సృష్టించవద్దని విజ్ఞప్తి చేశారు. రిజర్వేషన్లను అన్ని వర్గాలు స్వాగతించాలని ఈ సందర్భంగా వారు కోరారు. ఈ కార్యక్రమంలో సంగీతం రాజలింగం, ఇటుక రాజు మాదిగ, కొండేటి మల్లన్న, ప్రొఫెసర్ మల్లేష్ ,చింత స్వామి మాదిగ, మేరీ మాదిగ, జన్ను కనకరాజు మాదిగ, వెంకటేష్ , బాణాల మంగేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్మాణాలను కూల్చివేయడం అన్యాయం : బాధితుడు మంత్రి లక్ష్మణ్



కాప్రా మేజర్ న్యూస్.. కాప్రా రెవెన్యూ మండలం పరిధిలోని సర్వే నంబర్ 199/28 లో మంగళవారం రెవెన్యూ అధికారులు చేపట్టిన కూల్చివేతలు అన్యాయంగా, అమానవీయంగా చేపట్టారని స్థల యజమాని మంత్రి లక్ష్మణ్ పేర్కొన్నారు. బుధవారం చర్లపల్లి డివిజన్ చక్రిపురం లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో బాధితుడు మంత్రి లక్ష్మణ్ మాట్లాడుతూ.. సర్వే నంబర్ 199/28 స్థలాన్ని తన తండ్రి మంత్రి అడివయ్య 28 సంవత్సరాల క్రితం కొనుగోలు చేశారని తెలియజేశారు, 2011లో తాము నిర్మాణాలు చేపట్టే క్రమంలో అప్పటి కీసర రెవెన్యూ మండలం అధికారులు అడ్డుకున్నారని, తాము కోర్టుని ఆశ్రయించామని, కోర్టులో తమకు అనుకూలంగా జడ్జిమెంట్ వచ్చిందని తెలిపారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత 58 జీవో నిబంధనల ప్రకారం తమ కుటుంబ సభ్యులకు ప్రభుత్వం పట్టాలు జారీ చేశారని తెలిపారు. అప్పటినుండి స్థలం తమ ఆధీనంలోనే ఉందని వివరించారు. అకస్మాత్తుగా ఎలాంటి ముందస్తు సమాచారం లేకుండా, నోటీసులు ఇవ్వకుండా పోలీస్ బందోబస్తుతో రెవెన్యూ అధికారులు వచ్చి దశాబ్దాల క్రితం నిర్మించుకున్న కట్టడాలను అన్యాయంగా, అమానవీయంగా జెసిబిల సాయంతో కూల్చివేశారని ఆవేదన వ్యక్తం చేశారు. కూల్చివేతలు చేపట్టడానికి కారణాలు అడిగే అవకాశం ఇవ్వకుండా పోలీసులతో తనను అడ్డుకున్నారని తెలిపారు, మధ్యవర్తుల ద్వారా తనను డబ్బులు అడిగారని మంత్రి లక్ష్మణ్ ఆరోపించారు. సంబంధిత కొనుగోలు పత్రాలు, కోర్టు జడ్జిమెంట్ కాపీలు, 58 జీవో పట్టాలు విలేకరుల సమావేశంలో చూపించారు. కాప్రా రెవెన్యూ మండలం అధికారులు అన్యాయంగా తమ ఆస్తులను కూల్చివేసినందుకు తాను కోర్టును ఆశ్రయించి ఆస్తి, పరువు నష్టం దావా వేస్తానని తెలిపారు.

## అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తా : కార్పొరేటర్ గున్నాల సునీత యాదవ్



మల్కాజిగిరి, మేజర్ న్యూస్ : మౌలాలి డివిజన్ లోని అన్ని కాలనీలలో అభివృద్ధి పనులు వేగవంతం చేస్తున్నట్లు స్థానిక కార్పొరేటర్ గున్నాల సునీత శేఖర్ యాదవ్ తెలిపారు. బుధవారం మౌలాలి డివిజన్ పరిధిలోని ఆర్ కె హౌసింగ్ సొసైటీలో నూతన నంగా నిర్మించనున్న సిసి రోడ్డు పనుల కు ఆమె కొబ్బరికాయ కొట్టి లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం కార్పొరేటర్ మాట్లాడుతూ...కాలనీవాసుల వినతి మేరకు నూతనంగా సీసీ రోడ్డు వేయిస్తున్నానని చెప్పారు. కాలనీలో జరుగుతున్న అభివృద్ధి పనులలో ప్రజలు భాగస్వామ్యం కావాలని సూచించారు. అప్పుడే ఆయా పనులు పూర్తి అవుతాయని,మీ కాలనీ శరవేగంగా అభివృ ద్ధి చెందుతుందని కార్పొరేటర్ అన్నారు. తాము అడిగిన వెంటనే సీసీ రోడ్డు వేయిస్తు స్పందుకు కాలనీవాసులు ఈ సందర్భంగా కార్పొరేటర్ కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీజేపీ మల్కాజిగిరి సీనియర్ నాయకుడు గున్నాల చంద్రశేఖర్ యాదవ్, కాలనీ ప్రెసిడెంట్ పోసెట్టి, సెక్రెటరీ సుధాకర్ తో పాటు కాలనీవాసులు పాల్గొన్నారు.

## 10మంది కార్టూనిస్టులకు నగదు బహుమతుల ప్రదానం

ముషీరాబాద్,మేజర్‌న్యూస్ జీవీఆర్ కల్చరల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో రిటైర్డ్ ఐఎఎస్ డా.కేవీరమణాచారి 74వ జన్మదినోత్సవ వేడుకలను త్యాగరాయ గానసభ ప్రధాన ఆడిటోరియంలో నిర్వహించారు.ఈ కార్యక్రమం ఫౌండేషన్ ఛైర్మన్ గుదిబండి వెంకటరెడ్డి, ప్రధానకార్యదర్శి వీవీ రాఘవరెడ్డి నిర్వహించారు. హాస్యానందం కార్టూన్ పోటీలలో బహుమతి పొందిన కార్టూన్ విజేతలు 10మందికి ఒక్కొక్కరికి రూ.3వేల చొప్పున నగదు పురస్కారాలను అందజేసారు.డా.కేవీరమణాచారి, పి.రామకృష్ణ(పూర్వ జనరల్‌మేనేజర్ దక్షిణమధ్యరైల్వే), డా.చల్లా రాజశేఖర్‌రెడ్డి(సభాధ్యక్షులు), లంక లక్ష్మీనారాయణ, డా.రామరాజు శ్రీనివాసరావు, నిర్మలాప్రభాకర్(తెలుగు విశ్వవిద్యాలయం పాలకమండలి సభ్యురాలు), పి.రాము, బొమ్మన నరసింహారావు(కళావిపంచి సంస్థ అధ్యక్షులు) అతిథులుగా పాల్గొన్నారు.. కార్టూన్ విజేతలు వీరే–అరుణ్, గోపాలకృష్ణకామేశ్, కశ్యప్, లేపాక్షి, మోహన్‌కుమార్, నాగిశెట్టి, పద్మ, శేషిరెడ్డి, కుసుమిత లకు నగదు బహుమతులను అందజేసారు.పెద్దూరి వెంకటరమణ కార్యక్రమ సమన్వయం చేసారు. నిర్మలాప్రభాకర్ నాట్యగురువు( కనకదుర్గ నృత్యవిభావరి డైరెక్టర్) శిష్యబృందంచే నృత్య విభావరి నిర్వహించారు.

# 15న రవాణా శాఖామంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ దిష్టిబొమ్మ దహనం



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఆటో డ్రైవర్ల సమస్యలను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం అని తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు మండిపడ్డారు. అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ పార్టీ తమ ఎన్నికల మానిఫెస్టోలో ఆటో కార్మికుల సమస్యలను పరిష్కరిస్తామని హామీ ఇచ్చి, నెరవేర్చకుండా అన్యాయం చేసిందని ఆగ్రహం వ్యక్తం చేసారు. ఈ మేరకు హిమాయత్ నగర్, సత్యనారాయణ రెడ్డి భవన్ లో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ నేతలు బి. వెంకటేశం (ఏఐటీయూసీ), పి. శ్రీకాంత్ (సి.ఐ.టి.యు) ఎంఏ. సలీం, ఎండి. నజీర్ (యు.టి.ఏ.డబ్ల్యూ.ఏ), నిరంజన్ (బి.ఆర్.టి.యు), వి. ప్రవీణ్ (టియుసిఐ), రామ్ రెడ్డి (ఐ.ఎఫ్.టి.యు) సిహెచ్. జంగయ్య, ఎస్. అశోక్, ఏం. శ్రీనివాస్, ఏం. కృష్ణ (ఏఐటీయూసీ) తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ కన్వీనర్ బి. వెంకటేశం మాట్లాడుతూ... 2014 నుండి ఆటో డ్రైవర్ల సమస్యలను గత బిఆర్ఎస్ ప్రభుత్వం పరిష్కరించకుండా మోసం చేస్తే, నేటి కాంగ్రెస్ ప్రభుత్వం

- ఆటో డ్రైవర్ల సమస్యలను ప్రభుత్వం పట్టించుకోకపోవడం దుర్మార్గం
- 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి అఖిల పక్ష సమావేశం
- తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ

కూడా తమ సమస్యల పట్ల మోసపూరిత వైఖరి అవలంబిస్తోందని ఆరోపించారు. సమస్యల పరిష్కారం కోసం గత కొంత కాలంగా తెలంగాణ ఆటో డ్రైవర్స్ యూనియన్స్ జేఏసీ చేస్తున్న ఆందోళనను రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ పట్టించుకోకుండ దాటవేస్తుండడం అన్యాయమన్నారు. ఆటో డ్రైవర్లకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ సంవత్సరానికి రూ. 12 వేల ఆర్థిక సహాయం, ఇంధన చార్జీల పెంపునకు అనుగుణంగా ఆటో మీటర్ చార్జీలు పెంచడం, రవాణారంగా కార్మికులకు సంక్షేమ బోర్డు ఏర్పాటు, కొత్త ఆటో పర్మిట్ల మంజూరు, రాష్ట్ర ప్రభుత్వమే రవాణా అప్ ఏర్పాటు, స్కూల్ వ్యాన్లు, ఓలా, రాపిడో, ఉబెర్ ద్విచక్ర వాహనాలు, ఇతర జిల్లాల ఆటో లను నిషేదించాలని వంటి న్యాయమైన జేఏసీ డిమాండ్ లు ఉన్నాయని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తక్షణమే స్పందించి పరిష్కరించాలని, లేనిపక్షంలో రాష్ట్ర వ్యాప్త ఆందోళనలను తీవ్రతరం చేస్తామని అయన హెచ్చరించారు. కాంగ్రెస్ ప్రభుత్వ మొండి వైఖరి నిరసిస్తూ, ఈ నెల 15 న హైదరాబాద్ నారాయణగూడ ఫ్లై ఓవర్ కింద రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ దిష్టిబొమ్మ ను దగ్ధం చేస్తున్నామని, అలాగే ఈ నెల 24 న ఆటో డ్రైవర్ల సమస్యల పరిష్కారానికి బాగ్ లింగంపల్లి సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో అఖిల పక్ష సమావేశం నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ రెండు కార్యక్రమాలకు ఆటో డ్రైవర్లు అందరు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలనీ బి. వెంకటేశం విజ్ఞప్తి చేసారు

# ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యం

- గీతంలో నిర్వహించిన అంతర్జాతీయ సదస్సు
- ప్రారంభోత్సవంలో స్పష్టీకరించిన ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఆకెళ్ల



హైదరాబాద్,మేజర్ న్యూస్ ప్రతినిధి: ఆరోగ్య సంరక్షణలో నిరంతర పెట్టుబడి అవశ్యమని, ఇది ఉత్పాదకతను పెంచడంతో పాటు ప్రజారోగ్యం మెరుగుపరచడం, అసమానతలను తగ్గించడం వంటి దీర్ఘకాలిక సామాజిక ప్రయోజనాలకు దారితీస్తుందని డాక్టర్ రెడ్డీస్ ఇన్ స్టిట్యూట్ ఆఫ్ లైఫ్ సైన్సెస్ వ్యవస్థాపక డైరెక్టర్ డాక్టర్ ఆకెళ్ళ వెంకటేశ్వర్లు అబి ,ప్రాయ పడ్డారు. హైద రాబాద్ లోని గీతం స్కూల్ ఆఫ్ ఫార్మసీలో బుధవారం 'ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్రాలలో సమగ్ర ధోరణులు' అనే అంశంపై నిర్వహిస్తున్న మూడు రోజుల అంతర్జాతీయ సదస్సు ప్రారంభోత్సవంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఆరోగ్య సంరక్షణ రంగంలో ఆలోచనలు, ఆవిష్కరణల యొక్క శక్తివంతమైన మార్పిడికి వేదికగా ఈ సదస్సు ఉపకరిస్తోంది. ఆర్థిక పరిమితులు, రాజకీయ సమస్యలు, మౌలిక సదుపాయాలు, శిక్షణ పొందిన శ్రామిక శక్తి వంటి సవాళ్లను ప్రపంచ ఆరోగ్య సంరక్షణ రంగం (యూహెచ్ సీ) ఎదుర్కొంటోందని డాక్టర్ ఆకెళ్ళ తెలిపారు. యూహెచ్ సీని ప్రోత్సహించడంలో కీలకమైన సాధనాలుగా కృత్రిమ మేధస్సు (ఏఐ), డిజిటల్ హెల్త్ కేర్, టెలిమెడిసిన్, వ్యక్తిగతీకరించిన వైద్యం వంటి వినూత్న పరిష్కారాలను ఆయన సూచించారు. ప్రతి పౌరుడికీ మందులు సరమైనవి గా ఉండేలా మనం నిర్ధారించుకోవాలని డాక్టర్ ఆకెళ్ళ స్పష్టీకరించడంతో పాటు ఈ ప్రయత్నంలో సహకరించాలని శాస్త్రీయ సమాజానికి ఆయన పిలుపునిచ్చారు. ఆత్మీయ అతిథిగా పాల్గొన్న సీడీఎస్ సీవో హైదరాబాద్ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఎ.రామ్ కిషన్ మాట్లాడుతూ,సామాన్య రోగులకు మంచి ఔషధం యొక్క ప్రాముఖ్యతను నొక్కి చెబుతూ,విశ్వవ్యాప్తంగా




దాదాపు 7,129 వ్యాధులు ఉండగా,అందులో 85 అతి ప్రమాదకరమైనవన్నారు. ఆరోగ్య సంస్కరణలు, క్లినికల్ ట్రయల్స్, పరిశోధనలలో భారత ప్రభుత్వం చేస్తున్న ప్రయత్నాలను ఆయన వివరించారు. నాణ్యత, భద్రత, సామర్థ్యాన్ని నిర్ధారించడం ద్వారా సామాన్య జనాభా కోసం నూతన చికిత్సా ఔషధాలను అభివృద్ధి చేయడానికి విద్యా సంస్థలు ,పరిశ్రమ, నియంత్రణ సంస్థల మధ్య అంతరాన్ని తగ్గించే సమగ్ర విధానం ఆవశక్యతను ఆయన నొక్కి చెప్పారు. ఈ కార్యక్రమంలో ఫార్మసీ డీన్ ప్రొఫెసర్ జగత్తరన్ దాస్, ప్రోవీసీ ప్రొఫెసర్ డీ.ఎస్. రావు తదితరులు పాల్గొన్నారు. డాక్టర్ రెడ్డీస్ ప్రధాన శాస్త్రవేత్త ప్రొఫెసర్ పరిమల్ మిశ్రా, హైదరాబాద్ నైపర్ డీన్ ప్రొఫెసర్ శ్రీనివాస్ నండూరి, పంజాబ్ కేంద్రీయ విశ్వవిద్యాలయం ప్రొఫెసర్ వినోద్ కుమార్, క్రోయేషియాలోని సెంటర్ ఫర్ ఇన్ఫర్మేటిక్స్ శాస్త్రవేత్త డాక్టర్ జురికా నోవాక్ వంటి నిపుణులు పలు అంశాలపై ప్రసంగించారు. తొలుత, జ్యోతి ప్రజ్వలన చేసి అబ్ స్ట్రాక్ట్ పుస్తకాన్ని అతిథులు ఆవిష్కరించడంతో ఈ మూడు రోజుల సదస్సు శ్రీకారం చుట్టుకుంది. సదస్సు నిర్వాహకులు డాక్టర్ ప్రతీక్ పాఠక్, డాక్టర్ అశిష్ రంజన్ ద్వివేది స్వాగతవచనాలు పలుకగా, ఫార్మసీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి.శివకుమార్ వందన సమర్పణ చేశారు. ఈ సందర్భంగా ఫార్మసీ విద్యార్థిని స్వప్నిక చేసిన కూచిపూడి నృత్యం, అధ్యాపకుడు డాక్టర్ గటాడి శ్రీకాంత్ ప్రార్థనా గీతం ప్రేక్షకులను అలరించాయి. ఈ సదస్సు శుక్రవారం వరకు కొనసాగనుంది. ఫార్మాస్యూటికల్, ఆరోగ్య శాస్త్ర రంగాలలో సహకారం, ఆవిష్కరణలు పెంపొందించే లక్ష్యంతో విభిన్న ప్రసంగాలను నిర్వాహకులు ఏర్పాటు చేశారు.

# నల్ల పోచమ్మ' ఆలయాన్ని దర్శించిన 'నందికంటి శ్రీధర్'



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మౌలాలి విద్యుత్ సబ్ స్టేషన్ లోని శ్రీ శ్రీ నల్ల పోచమ్మ అమ్మవారిని బుధవారం తెలంగాణ రాష్ట్ర ఎంబీసీ డెవలప్మెంట్ కార్పొరేషన్ మాజీ చైర్మన్, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నందికం టి శ్రీధర్ దర్శించుకున్నారు. అనంతరం ఆలయ కమిటీ చైర్మన్ ముత్యం వెంకన్న గౌడ్ ఆధ్వర్యంలో రూపొందించబడిన క్యాలెండర్ ను ఆయన ఆవిష్కరించారు. ఈ కార్యక్ర మంలో బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయ కులు వంశీ ముదిరాజ్, సూర్యప్రకాష్, వి.శ్రీని వాస్ గౌడ్, సిలుముల కిరణ్ కుమార్, నాగ రాజ్ గౌడ్, వేణు, సతీష్, రాములు, విఠల్ ముదిరాజ్, బాబు తదితరులు పాల్గొన్నారు.

## పరమేశ్వరుని కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలి : పి. నాగి రెడ్డి

### భరత్ నగర్ శ్రీ హరి హర క్షేత్ర ఆలయంలో వైభవంగా శివ మహా పడిపూజ



మూసాపేట మేజర్ న్యూస్ : పరమేశ్వరుని కృప కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని శ్రీ హరి హర క్షేత్ర దేవస్థానం పాలకమండలి చైర్మన్ డాక్టర్ పి. నాగిరెడ్డి అన్నారు. కూకట్ పల్లి నియోజకవర్గం పరిధిలోని భరత్ నగర్ శ్రీహరి హర క్షేత్ర ఆలయ ప్రాంగణంలో కోహిర్ నరసింహ యాదవ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన శివ మహా పడిపూజ కార్యక్రమంలో నాగిరెడ్డి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నాగిరెడ్డి మాట్లాడుతూ ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని, కష్టనష్టాలను తట్టుకొని ప్రతి ఒక్కరు వారి జీవితంలో ఉన్నతంగా రాణించాలని వారందరికీ పరమేశ్వరుని అనుగ్రహం సిద్ధించాలని ఈ సందర్భంగా ప్రత్యేక పూజలు చేసినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పంతులు ఆంజనేయ చారి, వెంకటేష్ యాదవ్, జగదీష్, సంజీవరెడ్డి, రమేష్, వికే రావు, నాగరాజు, వేణు, రమేష్ భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## బాధ్యతలు స్వీకరించిన 'వెంకన్న' ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: మల్కాజిగిరి పట్టణ పరిధిలోని ఆనంద్ బాగ్ చౌరస్తా సమీపంలో గల శ్రీ లక్ష్మీ వేంకటేశ్వర స్వామి దేవాలయ అభివృద్ధి కమిటీకి చెందిన 14 మంది సభ్యులు బాధ్యతలు స్వీకరించారు.బుధవారం ఆలయ ఆవరణ లో జరిగిన కార్యక్రమంలో దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారి కె.మోహన్ రెడ్డి, ఆలయ కార్య నిర్వ హణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి సమక్షంలో కమిటీ సభ్యులు సానాది శంకర్, గుడిదెన పద్మావతీ, జెక్కనీ శ్రీధర్ (రాజు) నిజంపురం, మోర పాండుశ్రీకాంత్, వెలమా జాల రవీందర్ రెడ్డి, బొండ్లి కుమార్ సింగ్, వడ్ల ఏగొండ, పెండం అనిత, మన్య హేమంత్ కుమార్, వెంకట స్వామి, కొత్త సంజయ్ కుమార్, బండారు రత్నాకర్ రావు, పిట్ల గణేష్ (కన్నా)లు బాధ్యతలను చేపట్టారు. ఏడాది పాటు ఈ 14 మంది కమిటీ సభ్యులు ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులుగా వ్యవహరిస్తారని ఆలయ కార్య నిర్వాహణ అధికారి ఎ బి రవీంద్ర రెడ్డి తెలిపారు.


## ఎమ్మెల్సి ఎన్నికల్లో మాల పట్టభద్రులు పాలకులకు బుద్ధి చెప్పాలి

### మాల మహానాడు జాతీయ అధ్యక్షులు పబ్బతి శ్రీకృష్ణ



హైదరాబాద్ / మేజర్ న్యూస్ :ఉత్తర తెలంగాణా లో జరగబోయే ఎమ్ ఎల్సి ఎన్నికల్లో తమ ఓట్ల ద్వారా ఎస్సి వర్గీకరణ వాదులకు తగిన గుణపాఠం చెప్పకపోతే మాలలు తమ ఉనికిని కోల్పోయే ప్రమాదం ఉన్నదని, మాల మహానాడు జాతీయ అధ్యక్షులు. పబ్బతి శ్రీకృష్ణ ఆందోళన వ్యక్తం చేశారు. మాల సామాజిక వర్గాన్ని నమ్మించి గొంతు కోసిన రాజకీయ పార్టీలకు బుద్ధి చెప్పే అవకాశం ఎమ్మెల్సీ ఎన్నికల రూపంలో ఇప్పుడే వొచ్చిందని, పబ్బతి శ్రీకృష్ణ మాల పట్టభద్రులకు గుర్తు చేశారు. మేధావులు గా పేరున్న మాల పట్టభద్రులు ఇప్పటికైనా జాతి ప్రయోజనాలు దృష్టిలో ఉంచుకొని విలువైన ఓటుతో మనమేంటో నిరూపించు కోవాలని మాల మహానాడు విజ్ఞప్తి చేస్తున్నదన్నారు.. అలాగే జనాభా లెక్కలు ప్రజలకు అందుబాటులో పెట్టకుండా ప్రజలను మోసం చేయడం ప్రభుత్వానికి తగదని శ్రీకృష్ణ పేర్కొన్నారు.

## మహా కుంభ్. ..!



మాఘ పూర్ణిమ సందర్భంగా ఉత్తరప్రదేశ్ లోని ప్రయాగరాజ్ లో జరుగుతున్న మహాకుంభ మేళా లో కుటుంబ సమేతంగా పాల్గొని త్రివేణి సంగమం లో పవిత్ర స్నానం ఆచరించిన హరియాణా గవర్నర్ శ్రీ బండారు దత్తాత్రేయ . ఈ సందర్భంగా దత్తాత్రేయ మాట్లాడుతూ ఈ మహాకుంభ్ ప్రపంచంలోనే అతి పెద్ద ఆధ్యాత్మిక కార్యక్రమమని, భారతదేశ ఆధ్యాత్మిక, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన ఘనత ఈ మహాకుంభ్ సొంతం అని వారు పేర్కొన్నారు.: ముషీరాబాద్ మేజర్ న్యూస్

# అవుట్‌సోర్సింగ్ కోచ్‌లపై స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్ ఆగ్రహం..



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ : జిహెచ్ఎంసి స్పోర్ట్స్ అడిషనల్ కమిషనర్ యాదగిరిరావు ఔట్సోర్సింగ్ కోచ్ లపై ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. బుధవారం విక్టోరియా ప్లే గ్రౌండ్లో జిహెచ్ఎంసి పరిధిలోని ఐదు జోన్లలో పనిచేస్తున్న స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్లు, కోచ్ లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చాలీచాలని జీతాలతో తాత్కాలిక హోదాలో పనిచేస్తున్న కోచ్ ల పై ఇష్టాను రీతిలో ఆగ్రహాన్ని వ్యక్తం చేశారు. వారిని నిల్చోపెట్టి, నోటికి వచ్చిన రీతిలో, కనీస గౌరవం లేకుండా మాట్లాడారు. ఆయా సర్కిలలో హాజరవుతున్న విద్యార్థులు, వారు కడుతున్న ఫీజులు, ఉద్యోగుల జీతభత్యాలను పోల్చుతూ మాట్లాడారు. కొన్ని విభాగాల్లో కోచ్ లు వుండి, విద్యార్థుల హాజరు ఒకరు, ఇద్దరు మాత్రమే ఉంటే ఆ కోచ్ కు రెండు నెలల జీతాలు ఇచ్చేది లేదని స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్లకు ఆదేశాలు జారీ చేశారు. విక్టోరియా ప్లేగ్రౌండ్ లో ఓ గేమ్ లో శిక్షణ తీసుకునేందుకు విద్యార్థులు లేకపోయినా , రెండు సంవత్సరాలుగా కోచ్ కు జీతాలు ఎలా చెల్లిస్తున్నారంటూ ఖైరతాబాద్ జోన్ స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్ మాధవిని నిలదీశారు. ఇలా పలు సర్కిల్లో జిమ్, టేబుల్ టెన్నిస్, రెజ్లింగ్, రోలర్ స్కేటింగ్, బాక్సింగ్ విభాగాలు విద్యార్థులు లేనప్పటికీ, కోచ్ లకు ఎలా జీతాలు ఇస్తున్నారని ఆయా స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్లను ప్రశ్నించారు. దీంతో జిహెచ్ఎంసి స్పోర్ట్స్ విభాగం డొల్లతనం బయటపడినట్లు అయింది. ప్రతినెలా జిహెచ్ఎంసి ఈ ఐదు సర్కిల్లో ఆటల కోసం రూ. 5 కోట్ల 79 లక్షలు ఖర్చు పెడుతుంటే, జిహెచ్ఎంసి కి వస్తున్న ఆదాయం రూ.2 కోట్ల 92 లక్షలు మాత్రమే అని వివరించారు. కనుక తక్షణమే స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్లు, ఔట్సోర్సింగ్ కౌచ్ ల జీతాలపై కోతలు పెట్టాలని ఆదేశించారు. జిహెచ్ఎంసి కి స్పోర్ట్స్ విభాగంలో ఖర్చు ఎక్కువ ఆదాయం తక్కువగా వస్తుందని, స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్ల నిర్వహకంతో కొంతమందిని ఉచితంగా పోషిస్తున్నారని ఆగ్రహించారు. ఈ సమయంలో కొంతమంది స్పోర్ట్స్ ఇన్స్ట్రక్టర్లు, కోచ్ లతో అడిషనల్ కమిషనర్ కు వాగ్వివాదం చోటుచేసుకుంది. దీంతో తక్కువ జీతాలు, ఉండి లేని వసతులతో పనిచేస్తున్న తమపై, అడిషనల్ కమిషనర్ ఆగ్రహించడం తమను బాధించిందని పలువురు ఆవేదన వ్యక్తం చేశారు. అంతేకాకుండా అడిషనల్ స్పోర్ట్స్ డైరెక్టర్ హోదాకు సైతం ఆయన గౌరవం ఇవ్వకపోవడం శోచనీయంగా కనిపించింది. అంతేకాకుండా ఈ స్పోర్ట్స్ విభాగంలోని ఉద్యోగులు ఒకరిపై ఒకరు ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తారని తెలియ వచ్చింది. వివిధ హోదాల్లో ఉన్న, ఉన్నత ఉద్యోగుల మధ్య సఖ్యత లేక, ఇష్టారాజ్యం కావడంతో జిహెచ్ఎంసి ఆదాయానికి గండిపడుతున్నట్లు తెలిసింది. అడిషనల్ కమిషనర్ ఉద్యోగుల హోదాలను గుర్తించి, మోనోపోలి విధానానికి స్వస్తి చెప్పాలని కోరారు. జిహెచ్ఎంసి లో కల్పించిన హోదాల ప్రకారం ఉద్యోగులను గౌరవిస్తూ, వారితో పని చేయించుకుంటే వ్యవస్థ సక్రమంగా నడిచే అవకాశం ఉన్నట్లు పలువురు గుర్తు చేశారు.

## బయోఏషియా 2025లో జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు... అందుకోనున్న ప్రొఫెసర్ పాట్రిక్ టాన్



మాదాపూర్,మేజర్ న్యూస్ : ఫిబ్రవరి 24 నుండి 26 వరకు హెచ్ ఐ సి సి మాదాపూర్‌లో జరుగుతున్న బయోఆసియా 22వ ఎడిషన్‌లో జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డును, సింగపూర్ నేషనల్ యూనివర్సిటీ ఆఫ్ సింగపూర్, %ూ=జుజ×ూజు%, ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రొఫెసర్ పాట్రిక్ టాన్‌కు ప్రదానం చేస్తారు. ప్రెసిషన్ మెడిసిన్, క్యాన్సర్ జెనోమిక్స్ మరియు జనాభా ఆరోగ్య పరిశోధనలకు ఆయన చేసిన కృషికి గాను ఈ అవార్డును ప్రదానం చేస్తారు.బయోమెడికల్ పరిశోధన వ్యక్తిగతీకరించిన ఆరోగ్య సంరక్షణను ముందుకు తీసుకెళ్లడంలో ప్రొఫెసర్ టాన్ ఒక పరివర్తనాత్మక పాత్ర పోషించారు, ముఖ్యంగా ఆయన నాయకత్వం ద్వారా. జన్యుశాస్త్రాన్ని క్లినికల్ కేర్‌తో అనుసంధానించడంలో ఆయన మార్గదర్శక కృషి వైద్య భవిష్యత్తును రూపొందించిందని, ఆరోగ్య సంరక్షణను మరింత అంచనా వేసే, వ్యక్తిగతీకరించిన మరియు ఖచ్చితమైనదిగా చేసిందని %ూ=జుజ×ూజు% వద్ద ఒక పత్రికా ప్రకటన తెలిపింది.తెలంగాణ ప్రభుత్వం డైరెక్టర్ (లైఫ్ సైన్సెస్ మరియు ఫార్మా) శక్తి ఎం. నాగప్పన్ మాట్లాడుతూ "జీనోమ్ వ్యాలీ ఎక్సలెన్స్ అవార్డు బయోఏషియాలో ఒక ముఖ్యమైన అంశంగా మారింది, ఇది ప్రపంచంలోని అత్యంత విశిష్ట శాస్త్రవేత్తలు మరియు లైఫ్ సైన్సెస్‌లో నాయకులను వేడుక జరుపుకుంటుంది. క్యాన్సర్ జెనోమిక్స్ ప్రెసిషన్ మెడిసిన్‌లో ప్రొఫెసర్ పాట్రిక్ టాన్ యొక్క మార్గదర్శక కృషి, ఈ అవార్డు స్ఫూర్తిని వివరిస్తుంది. ఆయన రచనలు ప్రపంచ స్థాయిలో బయోమెడికల్ పరిశోధన వ్యక్తిగతీకరించిన ఆరోగ్య సంరక్షణ యొక్క సరిహద్దులను ముందుకు తీసుకెళ్లడంలో సహాయపడ్డాయని అన్నారు.

## రేడియో గొప్ప మాధ్యమం : డాక్టర్ కోట నీలిమ




అమీర్ పేట,మేజర్ న్యూస్:పర్యావరణ పరిరక్షణకు రేడియో గొప్ప మాధ్యమంగా నిలుస్తోందని కాంగ్రెస్ సనత్ నగర్ నియోజకవర్గ ఇంచార్జి,రచయిత్రి డాక్టర్ కోట నీలిమ అన్నారు.ప్రపంచ రేడియో దినోత్సవాన్ని పురస్కరించుకొని అందిన ఆహ్వానం మేరకు ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రంలో ప్రత్యేక ఇంటర్వ్యూకు హాజరయ్యారు.రేడియో-వాతావరణ మార్పు-వాతావరణ చర్యకు శక్తివంతమైన సాధనం అనే అంశంపై తన విశ్లేషణను తెలియజేశారు.ప్రపంచవ్యాప్తంగా వాతావరణం ఆందోళనకరంగా మారుతోందన్నారు.అగ్నిప్రమాదాలు, మంచుకొండలు కరగడం,సముద్రమట్టం పెరగడం,కాలుష్యం,ఉష్ణోగ్రతల పెరుగుదల వంటివి మానవులను ప్రమాదపు అంచులకు తీసుకెళ్తున్నాయన్నారు.అయితే వాటిని నియంత్రించడానికి టీవీ కంటే కూడా రేడియో గొప్ప మాధ్యమంగా నిలుస్తుందని అభిప్రాయపడ్డారు.ప్రజలను సమీకరించడంలో,ప్రభుత్వ విధానాల మార్పులను సాకారం చేయడంలో రేడియో ముఖ్య భూమికని పోషించాల్సిన అవసరాన్ని నొక్కి చెప్పారు.ప్రతిఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

## ప్రజలు నాపై ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటాను : ఎమ్మెల్యే కె.పి. వివేకానంద



కొంపల్లి మేజర్ న్యూస్ : ప్రజల సమస్యల పరిష్కారమే నా ప్రథమ లక్ష్యమని, నాపై ప్రజలు ఉంచిన విశ్వాసాన్ని నిలబెట్టుకునేందుకు ఎప్పుడూ అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే వివేకానంద అన్నారు. బుధవారం ఎమ్మెల్యే వివేకానంద తన నివాసంలో తనను కలవడానికి వచ్చిన ప్రజలను తమ సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి ఒక్కరి సమస్యను శ్రద్ధగా విని, తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. ప్రజల సమస్యలు త్వరితగతిన పరిష్కారమయ్యేలా కృషి చేస్తామని ఆయన భరోసా ఇచ్చారు. ముఖ్యంగా నీటి సరఫరా, నూతన సీసీ రోడ్లు, విద్యుత్, ఆరోగ్య పరిరక్షణ, పెన్షన్లు, రేషన్ కార్డులు తదితర అంశాలపై ప్రజలు ఆయనతో మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తామని ఎమ్మెల్యే వివేకానంద తెలిపారు. అనంతరం నియోజకవర్గానికి చెందిన ప్రజా ప్రతినిధులు, సంక్షేమ సంఘం నాయకులు, అభిమానులు, తమ ఇంట్లో జరుపుకునే శుభకార్యాలకు, ఇతర ప్రత్యేక కార్యక్రమాలకు రావాల్సిందిగా ఎమ్మెల్యేకి ఆహ్వాన పత్రాలు అందజేశారు.

## నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

అల్లాపూర్, మేజర్‌న్యూస్ :

బాలాజీనగర్ పరిధిలోని ఫిబ్రవరి 13వ తేది గురువారం కరెంటు సరఫరాలో అంతరాయం ఉంటుందని ఎఇ భీమలింగప్ప తెలిపారు. 11 కెవి ఖైత్లాపూర్ ఫీడర్ నుంచి ఖైత్లాపూర్ ఎస్ఎస్, సఫ్దార్‌నగర్, రాజీవ్‌గాంధీనగర్, జెవెన్‌హైట్స్ అపార్ట్‌మెంట్స్ తదితర ప్రాంతాల్లో కరెంటు సరఫారల్లో అంతరాయం ఉంటుందని తెలిపారు. వేశవికాలం సందర్భంగా : 11కెవి 7వ దశ ఫీడర్ 33/11కెవి ఐజెఎమ్ ఎస్ఎస్ ప్రాంతాలు, కెపిహెచ్‌బి, హెచ్ఎమ్‌బద్యూస్ ప్రాంతాల్లో ఉదయం 10.30 నుంచి మధ్యాహ్నం 3 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని వినియోగదారులు సహకరించాలని అభ్యర్థించారు. అసౌకర్యానికి చింతిస్తున్నామని తెలిపారు.

## వైదేహినగర్ నార్త్ కాలనీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఐటమ్స్ ఏర్పాటు చేయించండి

### జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్‌కు వినతి పత్రం అందించిన కాలనీ వాసులు





వనస్థలిపురం,మేజర్‌న్యూస్ః‌బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ పరిధి వైదేహినగర్ నార్త్ కాలనీ లో ఉన్న స్పోర్ట్స్ కాంప్లెక్స్ పార్క్‌లో ఓపెన్ జిమ్ ఐటమ్స్ ఏర్పాటు చేయించాలని, రోడ్డు నెంబర్ 1 వైదేహినగర్ నార్త్ చిల్డ్రన్ పార్క్ చుట్టూ బార్బెడ్ ఫెన్సింగ్ వేయించాలని కాలనీ వాసులు కోరారు. ఎల్బీనగర్ నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి ఆదేశాల మేరకు, బిఎన్‌రెడ్డినగర్ డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డి సమక్షంలో జిహెచ్ఎమ్‌సి జోనల్ కమీషనర్ హేమంత్ కేశవ్ పాటిల్ ను కలిసి వినతి పత్రం అందజేసినట్లు వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అద్యక్షులు పోగుల రాంబాబు తెలిపారు. స్పందించిన జోనల్ కమీషనర్ సాధ్యమైనంత త్వరలో వీటికి సంబందించిన నిధులు మంజూరు చేయించి ఏర్పాటు చేయిస్తామని హామీ ఇచ్చినట్లు తెలిపారు. వైదేహినగర్ నార్త్ కాలనీ అభివృద్ధికి నిరంతరం సహాయ సహకారాలు అందిస్తున్న నియోజకవర్గం శాసనసభ్యులు దేవిరెడ్డి సుధీర్‌రెడ్డి, డివిజన్ బిఆర్ఎస్ అధ్యక్షులు కటికరెడ్డి అరవింద్‌రెడ్డికి, ఓపెన్ జిమ్ ఐటమ్స్ త్వరలోనే మంజూరు చేయిస్తానని చెప్పిన జోనల్ కమీషనర్‌కు అసోసియేషన్ తరపున అధ్యక్షుడు పోగుల రాంబాబు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గడ్డి అన్నారం మార్కెట్ కమిటి మాజీ డైరెక్టర్ కర్నాటి అనిల్‌కుమార్, వైదేహినగర్ నార్త్ ఓనర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు లక్ష్మినారాయణ, నాగరాజు, ఆదిత్య, నరసింహ పాల్గొన్నారు.

## డిసెంబరు నెలలో అతి వైభవంగా తెలంగాణ -సంస్కృతి సంప్రదాయాల దశాబ్ది ఉత్సవాలు-నవీన్‌రెడ్డి-డా.దువ్వూరు ద్వారకానాథ్‌రెడ్డి

సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః‌తెలంగాణ-అమెరికా తెలుగు అసోసియేషన్ (టి.టి.ఏ.)ల దశాబ్ది ఉత్సవాలను డిసెంబర్ నెలలో అతి వైభవంగా నిర్వహిస్తున్నట్లు టి.టి.ఏ.అధ్యక్షులు మలిపెద్ది నవీన్‌రెడ్డి,ఇండియా కో-ఆర్డినేటర్ డా. దువ్వూరు ద్వారకానాథరెడ్డిలు ఓ ప్రకటనలో తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ నుంచి తెలంగాణ రాష్ట్రం విడిపోయిన తర్వాత అమెరికాలో డా. పైళ్ళ మల్లారెడ్డి నాయకత్వంలో ఏర్పాటైన టి.టి.ఏ. తెలంగాణ ప్రజల సాంస్కృతిక వైభవాన్ని, సంప్రదాయాలను ,కళల్ని గౌరవిస్తూ,ఏ దేశంలో ఉన్న వాటిని భావితరాలకు తీసుకెళ్ళే విధంగా కృషి చేస్తుందన్నారు. డిసెంబరు నెల రెండో వారంనుంచి టి.టి.ఏ. సేవా డెస్‌ను నిర్వహిస్తున్నట్లు,ఇందులో పలు సేవా కార్యక్రమాలనుకూడ రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించేందుకు తగిన సన్నాహాలు చేస్తున్నట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు మాతృభూమి రుణం తీర్చుకునేలా టి.టి.ఏ. దశాబ్ది ఉత్సవాల్లో సేవా డేస్ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు వారు పేర్కొన్నారు. సేవాడేస్ కార్యక్రమంలో ప్రధానంగా తెలంగాణ సాంస్కృతిక వైభవాన్ని ఎంతో పాటుపడిన ఎందరో కళాకారుల్ని,నటీ,నటుల్ని, విభిన్న రంగాల్లోని నిపుణులను, శాస్త్రవేత్తలను,వ్యాపారవేత్తలను హైదరాబాద్ నగరంను వేదికను తీసుకుని ఘనంగా సన్మానిస్తున్నట్లు వారు చెప్పారు. 2026 మే,జూన్ నెలల్లో అమెరికాలో టి.టి.ఏ. దశాబ్ది ఉత్సవాల కన్వెన్షన్‌ను నిర్వహించడం జరుగుతుందని, తెలంగాణ సంస్కృతిని ప్రభావితంచేఏ ఆనేక మందిని అమెరికాలో జరిగే కన్‌వెన్షన్‌లో కూడా సత్కరించడం జరుగుతుందన్నారు.

## సూర్య దిన పత్రిక క్యాలండర్‌ను ఆవిష్కరించిన తెలంగాణ నాయీ బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ




సిటీబ్యూరో,మేజర్‌న్యూస్ః సూర్య దిన పత్రికను తెలగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం అధ్యక్షులు పాల్వాయి శ్రీనివాస్ నాయీ చేతులమీదుగా నూతన సంవత్సర క్యాలండర్‌ను లాంఛనంగా ఆవిష్కరించారు. మంగళవారం గుడి మల్కాపూర్ బాలాజీనగర్‌లోని తెలంగాణ రాష్ట్ర నాయీ బ్రాహ్మణ సేవా సంఘం కార్యాలయంలో ఘనంగా ఆవిష్కరించారు. అనంతరం పాల్వాయి శ్రీనివాస్ నాయీ మాట్లాడు తూ బి.సి. కులాల సంక్షేమానికి, బి.సి.ల హక్కుల సాధనకోసం సూర్య దిన పత్రికలో ప్రత్యేకంగా కథనాలు ప్రచురించి, బి.సి.ల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకురావడంలో ఎంతో కృషిచేస్తున్న పత్రిక యాజమాన్యానికి ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షులు విజయ్‌సాయి నాయుడు,రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరి రమేష్ కోడిచెర్ల, రాష్ట్ర నాయకులు ప్రేమ్,పాల్వాయి శ్రీహరి,రాష్ట్ర బి.జె.పి. నాయీ బ్రాహ్మణ సెల్ కన్వీనర్ ఆనంద్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో ఎన్‌ఫాబ్రికా ఆర్‌అండ్‌డీ కేంద్రం ప్రారంభం

## - ఇంజనీరింగ్ విభాగాల్లో అభ్యర్థుల నియామకం



హైదరాబాద్, మేజర్ న్యూస్: ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ నెట్‌వర్కింగ్‌లో అగ్రగామి, యాక్సిలరేటెడ్ కంప్యూట్ ఫ్యాబ్రిక్ (ఏసీఎఫ్) చిప్ ఆవిష్కర్త ఎన్‌ఫాబ్రికా కార్పొరేషన్ తన ఆర్‌అండ్‌డీ కేంద్రాన్ని హైదరాబాద్‌లో ప్రారంభించింది. ఈ సందర్భంగా ఎన్‌ఫాబ్రికా చీఫ్ డెవలప్‌మెంట్ ఆఫీసర్ శ్రీజీత్ ముఖర్జీ మాట్లాడుతూ భారతదేశంలో ఈ కార్యాలయం ద్వారా ఎన్‌ఫాబ్రికా ప్రపంచ స్థాయి ఇంజనీరింగ్ బృందాన్ని అభివృద్ధి చేయడమే కాకుండా, సిలికాన్, సాఫ్ట్‌వేర్ ప్రొడక్ట్ అభివృద్ధి కార్యకలాపాలను విస్తరించడానికి అనువైన వేదికను అందించనుందని తెలిపారు. దీని ద్వారా ప్రతిభావంతులైన నిపుణులతో అత్యాధునిక ఏఐ నెట్‌వర్కింగ్ ఉత్పత్తులను అభివృద్ధి చేయడంలో ముందంజలో నిలవనుందన్నారు. జనరేటివ్ ఏఐ వినియోగం వేగంగా పెరుగుతుందన్నారు. టెస్ట్ టైం కంప్యూట్, రీజనింగ్ మోడల్స్ వంటి ఆధునిక ఆవిష్కరణలతో కూడిన సవాళ్లు కూడా పెరుగుతున్నాయన్నారు. ఈ టెక్నాలజీ 2,000 జీపీయూల నుంచి 100,000 పైగా జీపీయూల కలిగిన క్లస్టర్లలో ఉత్తమ పని తీరును అందించడంతో పాటు నెట్‌వర్క్ డిజైన్లను సరళీకృతం చేసి క్యాపిటల్, ఆపరేషనల్ ఖర్చులను తగ్గించగలదన్నారు. భారతదేశం ఆధునిక డిజిటల్ పబ్లిక్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ ద్వారా వైవిధ్యభరిత డెమోగ్రాఫిక్, ఎకనామిక్ ల్యాండ్‌స్కేప్‌ను ఆధునీకరణ చేయడంలో కీలక పాత్ర పోషిస్తుందన్నారు. 2025 నాటికి భారతదేశ ఏఐ మార్కెట్ 8 బిలియన్ డాలర్లకు చేరుకునే అవకాశం ఉందని తెలిపారు. ఇది 2020 నుంచి 2025 మధ్య సగటు 40 శాతం వృద్ధి రేటుతో అభివృద్ధి చెందుతుందన్నారు.
హైదరాబాద్లోని ఎన్‌ఫాబ్రికా ఆర్‌అండ్‌డీ సెంటర్.. అత్యాధునిక ఇంజనీర్లు, డెవలపర్లు ఉన్న విద్యా సంబంధిత వాతావరణంలో ఏర్పాటు అయిందన్నారు. ఈ కేంద్రం జనరేటివ్ ఏఐ అవసరాలను తీర్చే ప్రత్యేకమైన పరిష్కారాలను అభివృద్ధి చేయడానికి అవకాశాలు కల్పిస్తుందని తెలిపారు. కంప్యూటర్ టెక్నాలజీ పురోగతి ఎల్లప్పుడూ ఇంటర్‌కనెక్ట్, స్కేలింగ్ సామర్థ్యాలపై ఆధారపడి ఉంటుందన్నారు. అత్యాధునిక నెట్‌వర్కింగ్ సామర్థ్యాలను అందించేందుకు, ఎన్‌ఫాబ్రికా భారతదేశాన్ని గ్లోబల్ ఏఐ రంగంలో ప్రముఖంగా నిలిపేందుకు కట్టుబడి ఉందన్నారు. ఈ విస్తృత మార్కెట్‌లో అభివృద్ధి చేసుకునే అపార అవకాశాలు ఉన్నాయన్నారు. హైదరాబాద్‌లోని మా సొంత ఆర్‌అండ్‌డీ హబ్ ద్వారా భారతదేశంలోని ప్రతిభావంతులైన టాలెంట్‌ను వినియోగించుకొని నూతన ఆవిష్కరణలను ముందుకు తీసుకెళ్లేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు.
ఎన్‌ఫాబ్రికాను 2020లో స్థాపించారు. సిలికాన్ వ్యాలీ నిపుణులు రోచన్ శంకర్, శ్రీజీత్ ముఖర్జీ, బ్రాడ్కామ్, గూగుల్, ఏడబ్ల్యుఎస్, ఇంటెల్ వంటి దిగ్గజ కంపెనీల్లో ఆధిపత్యం చెలాయించిన సిలికాన్, సాఫ్ట్‌వేర్ నిపుణులు ప్రారంభించారు. ఇటీవల 3.2 టెరాబిట్/సెకన్డ (టీబీపీఎస్) ఏసీఎఫ్ సూపర్ నిక్ చిప్‌ను అందుబాటులోకి తీసుకురావడంతో పాటు 115 మిలియన్ డాలర్లు సిరీస్ సీ రౌండ్ నిధులు సమీకరించింది. మొత్తం 260 మిలియన్ డాలర్ల పెట్టుబడులను సేకరించింది. ప్రొడక్ట్, అప్లికేషన్ అభివృద్ధిని వేగవంతం చేయడానికి ఇంజనీరింగ్ విభాగాల్లో ప్రతిభావంతులైన అభ్యర్థులను నియమించుకుంటుంది.

# అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో.. సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్, ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభం

## - టాప్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలే లక్ష్యం




సోమాజిగూడ/మేజర్ న్యూస్: యువ ఐటీ నిపుణులకు సాఫ్ట్‌వేర్ నైపుణ్యాన్ని అందించడం, టాప్ కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు పొందేందుకు సహాయపడటమే లక్ష్యంగా అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ ఆధ్వర్యంలో కూకట్‌పల్లిలోని సంస్థ కార్యాలయంలో సమగ్ర సాఫ్ట్‌వేర్ ట్రైనింగ్ %డ% ప్లేస్‌మెంట్ ప్రోగ్రామ్ ప్రారంభమైంది. ఈ వివరాలు వెల్లడించేందుకు సోమాజిగూడలోని కేసీపీ మెర్క్యురీలో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అల్లాడి క్లౌడ్ ట్రైనింగ్ సీఈవో మల్లేశయ్య అల్లాడి మాట్లాడుతూ ఈ ప్రోగ్రామ్ ద్వారా అభ్యర్థులకు ప్రస్తుతం డిమాండ్‌లో ఉన్న టెక్నాలజీల్లో నైపుణ్యాలను అందించనున్నామని చెప్పారు. ఉద్యోగ అవకాశాలు పొందేలా మార్గనిర్దేశం చేయనున్నామని తెలిపారు. ఈ ప్రోగ్రామ్‌లో ఇండస్ట్రీలో డిమాండ్ ఉన్న ప్రధాన సాఫ్ట్‌వేర్ టెక్నాలజీలను కవర్ చేయనున్నామని తెలిపారు. అవి.. ఏఐఎంఎల్ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ %డ% మెషిన్ లెర్నింగ్), డేటా సైన్స్, ఫుల్ స్టాక్ డెవలప్‌మెంట్ (జావా %డ% పైథాన్), ఏడబ్ల్యుఎస్ డెవ్‌ఓప్స్, అజ్యూర్ క్లౌడ్, సైబర్ సెక్యూరిటీ, ఆటోమేషన్ సెలీనియం టెస్టింగ్, ఎంబెడెడ్ సిస్టమ్స్, ఎల్‌ఓటీ, ఫ్లటర్ ఉన్నాయన్నారు. ఇవి ఇండస్ట్రీ బెస్ట్ ప్రాక్టీసెస్ %డ% రియల్-వర్ల్డ్ ప్రాజెక్ట్ ఎక్స్‌పీరియన్స్ ద్వారా బోధన జరుగుతాయని తెలిపారు.
ఇరవై ఏళ్లకు పైగా అనుభవం ఉన్న టెక్నాలజీ నిపుణులు అభ్యర్థులకు శిక్షణ అందించనున్నారని చెప్పారు. ఫుల్ టైం ట్రైనింగ్ అందుబాటులో ఉంటుందన్నారు. అభ్యర్థులు డే టైం, ఈవెనింగ్ టైం ట్రైనింగ్‌కి యాక్సెస్ పొందవచ్చన్నారు. ప్రాక్టికల్, లైవ్ ప్రాజెక్ట్స్‌పై ప్రత్యేకంగా దృష్టి పెట్టామన్నారు. ట్రైనీలు అడుగడుగునా అనుభవాన్ని పొందటంతో పాటు సమస్యలను పరిష్కరించే నైపుణ్యాలు అభివృద్ధి చేసుకోవచ్చని చెప్పారు. యాక్ట్ నౌ అత్యాధునిక ఆన్‌లైన్ లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ అని తెలిపారు. ఆండ్రాయిడ్, ఐఓఎస్ యాప్స్ ద్వారా నేర్చుకునే అవకాశం కలదన్నారు. రికార్డ్ చేసిన క్లాసెస్, స్టడీ మెటీరియల్స్, ప్రాక్టీస్ టెస్టులు, సెల్ఫ్ అసెస్మెంట్ ఉన్నాయన్నారు. యూఎస్ ఆధారిత సీనియర్ సాఫ్ట్‌వేర్ ఇంజనీరింగ్ మెంటార్ల ద్వారా మాక్ ఇంటర్వ్యూస్ కలవన్నారు. కమ్యూనికేషన్ స్కిల్స్, వ్యక్తిత్వ వికాస శిక్షణకు అదనపు ఛార్జీలు లేవన్నారు. శిక్షణ పూర్తయిన తర్వాత యాక్ట్ నౌ అగ్రశ్రేణి కంపెనీల్లో ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు సహాయపడుతుందని చెప్పారు. యాక్ట్ నౌ సొంత సాఫ్ట్‌వేర్ కంపెనీలు..అల్లాడి క్లౌడ్ సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్, ఐనివే సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ అన్నారు. ట్రైనింగ్ విజయవంతంగా పూర్తి చేసిన అభ్యర్థులకు అవసరమైన విధంగా ఇంటర్న్‌షిప్ అవకాశాలు కలవన్నారు. ఇంటర్న్‌షిప్ విజయవంతంగా పూర్తయిన వారికి ఫుల్ టైం ఉద్యోగం కలదన్నారు. సంబంధిత విభాగంలో బ్యాచిలర్ డిగ్రీ, సాఫ్ట్‌వేర్ డెవలప్‌మెంట్ పట్ల ఆసక్తి, ప్రాథమిక ప్రోగ్రామింగ్ పరిజ్ఞానం ఉంటే మంచిదన్నారు. అయితే, అది తప్పనిసరి కాదన్నారు.

# పాఠశాలల్లో డిజిటల్ బోర్డును తప్పక వినియోగించాలి :డిఇఓ విజయకుమారి



కూకట్ పల్లి మేజర్ న్యూస్ :పాఠశాలలో ఐఎఫ్ పిలను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించాలని డీఈవో విజయ్ కుమారి సూచించారు. బాలానగర్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఐఎఫ్ పి ట్రైనింగ్ కి మేడ్చల్ జిల్లా విద్యాశాఖాధికారి విజయ కుమారి హాజరై కార్యక్రమాన్ని ఉద్దేశించి మాట్లాడారు. పాఠశాలలో ఐఎఫ్పీలను సమర్థవంతంగా వినియోగించి డిజిటల్ బోధనతో విద్యార్థులకు నాణ్యమైన విద్యను అందించడం ద్వారా విద్యార్థుల అభ్యసన స్థాయిని పెంచే విధంగా కృషి చేయాలని అన్నారు. ఈ శిక్షణ ద్వారా ఉపాధ్యాయులు ఆయా సబ్జెక్టుల్లో డిజిటల్ బోర్డు వినియోగం పట్ల తగిన నైపుణ్యాలు పెంపొందించుకొని తరగతి గదిలో ప్రతి రోజూ లాగిన్ అయి విద్యార్థులకు చక్కగా పాఠాలు బోధించాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు అరుణ జ్యోతి, ఉపాధ్యాయులు వెంకటేశ్వరరావు, బయోలాజికల్ సైన్స్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# అర్చకులు రంగరాజన్‌కు అండగా నిలుస్తాం ...

## తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ నేతల వెల్లడి



హిమాయత్ నగర్, మేజర్ న్యూస్ :చిలుకూరు బాలాజీ దేవాలయ ప్రధాన అర్చకులు రంగరాజన్ పై జరిగిన దాడిని తెలంగాణ అర్చక ఉద్యోగ జేఏసీ నేతలు తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు తుల్జా భవన్ ధర్మశాల లో జరిగినటువంటి అర్చక ఉద్యోగ జేఏసీ నేతల సమావేశంలో ప్రధాన నేతలు మాట్లాడారు. ఈ దాడి ఎవరు చేసిన, సనాతన వైదిక ధర్మంపై చేసిన దాడిగా పరిగణిస్తున్నామని అన్నారు. ఇటువంటి దాడులు చేసే వారిని ఉపేక్షించేది లేదని ఆగ్రహించారు. గత దశాబ్దాలుగా దేవాలయంలో హిందూ ధర్మ పరిరక్షణకు కృషి చేస్తున్నటువంటి వ్యక్తిని రామరాజ్యం సభ్యులమని చెప్పి దాడి చేయడం చాలా అమానుషకరమని జేఏసీ సభ్యులు తీర్మానించారు. ఇటువంటి చర్యలు పునరావతమైతే తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అర్చకులు మరియు దేవాదాయ శాఖ ఉద్యోగులు తీవ్రంగా పరిగణిస్తామని హెచ్చరించారు. ఈ విషయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెంటనే స్పందించి రంగరాజన్ కి ఫోన్ చేసి ధైర్యం చెప్పడం అభినందనీయమన్నారు. ఈ సమావేశంలో అర్చక ఉద్యోగ జేఏసీ కన్వీనర్ పరాశరం రవీంద్ర చార్యులు, ఉద్యోగ సంఘం అధ్యక్షులు తాండూరి కృష్ణమాచార్యులు, హైదరాబాద్ గ్రేటర్ ఉద్యోగ శాఖ అధ్యక్షులు బండారు జగపతి, జేఏసీ చైర్మన్ గంగు ఉపేంద్ర శర్మ, అధ్యక్షులు చింతపట్ల బద్రీనాథ్ చార్యులు, అగ్నిహోత్రం చంద్రశేఖర శర్మ, రామ్మోహన్, ప్రచార కార్యదర్శి రిపాజ శర్మ, ప్రధాన కార్యదర్శి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లోని మోన్ అమోర్ ప్యాలెస్‌లో సుధా రెడ్డి దౌమ్ గ్రాండ్ లాంచ్



హైదరాబాద్, మేజర్ న్యూస్: : హైదరాబాద్‌లోని ఎలైట్ ఆర్ట్, డిజైన్ అభిమానులు, వ్యసనపరులు హైదరాబాద్‌లో ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్న దౌమ్ ప్రారంభానికి ఆతిథ్యం ఇవ్వడానికి ఆకర్షణీయమైన మోన్ అమోర్ ప్యాలెస్‌లో సమావేశమయ్యారు. లగ్జరీ ఫ్రెంచ్ క్రిస్టల్ దిగ్గజం దౌమ్. ప్రముఖ పరోపకారి, వ్యాపారవేత్త సుధా రెడ్డి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు.
1878లో స్థాపించబడిన దౌమ్, దాని పేట్ డి వెర్రే టెక్నిక్‌కు ప్రసిద్ధి చెందింది, ఇది అరుదైన మరియు క్లిష్టమైన గాజు తయారీ ప్రక్రియ, ఇది లగ్జరీ క్రిస్టల్ ఆర్ట్ ప్రపంచంలో బ్రాండ్‌ను ప్రత్యేకంగా చేసింది. 20వ మరియు 21వ శతాబ్దాలలోని గొప్ప కళాకారులతో కలిసి పని చేసే వారసత్వంతో, దౌమ్ యొక్క కళాఖండాలు ప్రపంచవ్యాప్తంగా ఉన్న కలెక్టర్లు, కళాభిమానులచే ఆదరించబడ్డాయి. హైదరాబాద్ లాంచ్ ఒక మైలురాయిని సూచిస్తుంది, ఇది బ్రాండ్ యొక్క అద్భుతమైన నైపుణ్యాన్ని వివేకం గల భారతీయ ప్రేక్షకులకు తీసుకువస్తుంది.
ఈ సాయంత్రం ప్రముఖ ఆర్ట్ కలెక్టర్లు, ఆర్కిటెక్ట్‌లు మరియు డిజైన్ నిపుణులను కలిగి ఉన్న ఎలైట్ గెస్ట్ లిస్ట్‌తో అలంకరించబడింది, వీరంతా దౌమ్ యొక్క అసాధారణ క్రియేషన్స్‌తో మంత్రముగ్ధులయ్యారు. పింకీ రెడ్డి, కామినీ సరాఫ్, కళాకారుడు అంజు మోడీ మరియు ఆర్కిటెక్ట్ సుప్రజా రావు హాజరైన వారిలో ప్రముఖులు ఉన్నారు. హాజరైన వారికి బ్రాండ్ యొక్క అత్యుత్తమ భాగాల ప్రదర్శన ఇవ్వబడింది, ప్రతి ఒక్కటి కళాత్మకత మరియు నైపుణ్యం యొక్క కలకాలం కలయికను ప్రతిబింబిస్తుంది.
ఈ సందర్భంగా సుధా రెడ్డి మాట్లాడుతూ, కళ ఎప్పుడూ నా జీవితంలో ఒక భాగమని, అదే సమయంలో ఆవిష్కరిస్తూ సంప్రదాయ హస్తకళను కాపాడుకోవడంలో బ్రాండ్‌కు ఉన్న నిబద్ధతను నేను నిజంగా అభినందిస్తున్నాను. ఈ హెరిటేజ్ బ్రాండ్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడం నిజంగా ప్రత్యేకమైనదని, నగరంలోని అభిరుచులు ఈ పనుల యొక్క పరిపూర్ణ సౌందర్యాన్ని మరియు సంక్లిష్టతను మెచ్చుకుంటారని నేను నమ్ముతున్నాను.
లాంచ్ సాయంత్రం జరుపుకుంటారు సృజనాత్మకత మరియు లగ్జరీ దౌమ్ ఇండియా చాప్టర్‌లో, ఎదురుచూడాల్సిన ఉత్తేజకరమైన విషయాలు. దౌమ్ వంటి ఆకర్షణీయమైన మరియు అద్భుతమైన బ్రాండ్‌కు తగిన విధంగా ప్రత్యేకంగా రూపొందించిన సంభాషణలు, రుచికరమైన ఫైన్ హార్స్ డి ఓయూవ్‌లు మరియు లీనమయ్యే కళల అనుభవాన్ని సాయంత్రం పూట సాగిస్తుండగా ఇవన్నీ విడదీయరాని మొజాయిక్ లాగా కలిసి వచ్చాయి.

# సమస్యలు పరిష్కరించాలని పీఏసీ చైర్మన్,ఎమ్మెల్యే గాంధీకి వినతి




4) కొండాపూర్,మేజర్ న్యూస్ : కొండాపూర్ డివిజన్ పరిధిలోని శ్రీ రాం నగర్ %సూ% బ్లాక్ కాలనీ గల పలు సమస్యలు, చేపట్టాల్సిన పలు అభివృద్ధి పనులపై కాలనీ వాసులు పీఏసీ చైర్మన్, ఎమ్మెల్యే ఆరికెపూడి గాంధీనీ అయన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శ్రీ రాం నగర్ కాలనీ లో ప్రధాన రహదారి నుండి కొండాపూర్ ప్రభుత్వ ఆసుపత్రి వరకు రోడ్డు వేయాలని కాలనీలో అంపూర్తిగా మిగిలిపోయిన సీసీ రోడ్డు ను వేయాలని, మంచి నీటి వ్యవస్థ ను మెరుగుపర్చలని, విధి దీపాలను వ్యవస్థను ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే గాంధీని కోరారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూ శ్రీరామ్ కాలనీలో త్వరలో పర్యటిస్తానని కాలనీ వాసులు హామీ ఇచ్చారు. కాలనీలో నెలకొన్న సమస్యలను పరిష్కరించడానికి కృషి చేస్తానని అన్నారు. మంచి నీటి సరఫరా లో అంతరాయం లేకుండా మెరుగైన మంచినీటి సరఫరా చేయాలని, అవసరమున్న చోట మంచి నీటి సరఫరా సమయం పెంచాలని , తక్కువ ప్రెజర్ తో వచ్చే చోట తగు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే గాంధీ జలమండలి అధికారులకు ఫోన్ ద్వారా తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు చాంద్ పాషా, శ్రీ రాం నగర్ కాలనీ ప్రెసిడెంట్ శివకుమార్, విజయ్ కుమార్ ,వెంకట రమణ, రాజ్ కుమార్, నారాయణ, కాలనీ వాసులు తదితరులు పాల్గొన్నారు.

# రమజాన్ ప్రత్యేక రాయితీతో...మా వద్ద ఇంపోర్టెడ్ జానిమాజ్‌లు

▶▶ త్వరలో కార్పెట్, జానిమాజ్‌ల తయారీ కేంద్రం ప్రారంభిస్తాం

▶▶ ముహమ్మద్ క్యాప్ మార్టు యజమాని ఇల్యాస్ బుఖారి వెల్లడి



చార్మినార్, మేజర్ న్యూస్:హైదరాబాద్ పాతబస్తీ మదీనా సర్కిల్ లోని ముహమ్మద్ క్యాప్ మార్టులో జానిమాజ్ లు, కార్పెట్ల మానుఫ్యాక్చరింగ్ ఏర్పాటు చేస్తామని క్యాప్ మార్టు మేనేజింగ్ డైరెక్టర్ ఇల్యాస్ బుఖారి తెలిపారు. సంవత్సరాలుగా ఖాలిన్ లు తయారవుతున్నాయని, వాటిని జానిమాజ్ లుగా రూపొందించిన ఘనత ముహమ్మద్ క్యాప్ మార్టుకు దక్కుతుందన్నారు. దేశంలోని నలుమూలల మసీదులకు జానిమాజ్ లను సరఫరా చేసే గౌరవం ముహమ్మద్ క్యాప్ మార్ట్ కు దక్కిందన్నారు. ఏటా మాదిరిగానే రమజాన్ మాసంలో మస్జిదులకు అన్నిరకాల స్వదేశీ, ఇంపోర్టెడ్ జానిమాజ్ లు ప్రత్యేక రాయితీతో అమ్మకానికి సిద్ధంగా ఉన్నాయన్నారు. సౌదీ అరేబియా, టర్కీ, బెల్జియం దేశాలకు చెందిన కార్పెట్ జానిమాజ్ లకు మంచి డిమాండ్ ఉందన్నారు. మూడు రకాల రంగుల్లో మదీనా మస్జిదు జానిమాజ్ లు సిద్ధంగా ఉన్నాయన్నారు. మరణించిన తమ పెద్దల పేరిట మస్జిదులకు జానిమాజ్ లు అందివ్వడంతోపాటు, కొత్తగా పెళ్లయిన జంటకు కానుకగా పవిత్ర ఖుర్ఆన్, జానిమాజ్ కానుకగా అందించడం సంప్రదాయంగా ఉందని చెప్పారు. ముహమ్మద్ క్యాప్ మార్టులో నాణ్యతతో కూడిన కార్పెట్ లు సరసమైన ధరల్లో అందుబాటులో ఉన్నాయని చెప్పారు. ఇంటి అందాన్ని పెంచేందుకు ఇస్లామీయ కళాఖండాలతో కూడిన గోడలకు వేలాడదీసే



కార్పెట్లు తమ వద్ద ఉన్నాయని వివరించారు. జానిమాజ్ లతోపాటు హజ్, ఉమ్రా యాత్రకు సంబంధించిన ఇహ్రామ్ దుస్తులు అందుబాటులో ఉన్నాయన్నారు. ఈ సందర్భంగా సుల్తాన్ మోహియుద్దీన్ నక్షబందీ, ఖారీ నసీరుద్దీన్ లు పాల్గొన్నారు.

# వనస్థలిపురంలో శివయ్య’ లఘు చిత్రం షూటింగ్ పూజా కార్యక్రమం

▶▶ క్లాఫ్ కొట్టి షూటింగ్ ప్రారంభించిన సంజయ్‌కుమార్, బాబుగౌడ్

▶▶ శివయ్య’ కు మంచి ఆదరణ దక్కుతుంది

▶▶ స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్






వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపురంలోని శ్రీశ్రీశ్రీ పద్మావతీ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో శివయ్య’ లఘు చిత్రం షూటింగ్ పూజా కార్యక్రమం జరిగింది. చిత్రం యూనిట్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి స్ఫూర్తి సేవా సమితి అధ్యక్షులు కొలిశెట్టి సంజయ్‌కుమార్, గెల్డ్ మెన్ బాబు గౌడ్‌లు ముఖ్య అతిధులుగా హాజరై క్లాఫ్ కొట్టి షూటింగ్‌ను ప్రారంభించారు. అనంతరం సంజయ్‌కుమార్ మాట్లాడుతూ శివయ్య లఘు చిత్రంకు కథ, మాటలు, స్క్రీన్ ప్లే డైరెక్షన్ చేస్తున్న అంజి, నిర్మాత కొయ్యలకొండ రవి, ఎడిటర్ సాయికృష్ణ, డిఓపి మురళికృష్ణ, చిత్రం యూనిట్ సభ్యులందరికి శుభాకాంక్షలు తెలిపారు. చిత్రం షూటింగ్ త్వరగా పూర్తి చేసుకొని ప్రజల నుంచి మంచి స్పందన లభించాలని ఆకాంక్షించారు. చిత్రం అందరు ఇష్టపడేలా ఉండాలని, మంచి కంటెంట్ ఉన్న చిత్రాలను ప్రేక్షకులు ఎప్పుడూ ఆదరిస్తారని, ఆ దిశగా శివయ్య లఘు చిత్రం కు కూడా మంచి ఆదరణ దక్కుతోంద న్న నమ్మకం ఉందని సంజయ్‌కుమార్ చెప్పారు. చిత్రం డైరెక్టర్ అంజి మాట్లాడుతూ చిత్రం ఒక్క ముఖ్య కథాంశం దేవుడు ఉన్నాడా లేడా, సృష్టిలోని పంచభూతాల యొక్క ప్రాముఖ్యతను తెలిపే విధంగా చిత్రం ఉండబోతుందన్నారు. ఈ కార్యక్రమంలో గోరిగంటి వెంకటేష్, ఆన్ టీవీ చైర్మన్ బాలు పాల్గొన్నారు.

# ఘనంగా శివ స్వాముల పడిపూజలు

నిజాంపేట్ మేజర్ న్యూస్ : బాచుపల్లి శివాలయంలో మహా శివ పడిపూజ వేడుకలు బుధవారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి 17వ డివిజన్ మాజీ కార్పొరేటర్ ఆగం రాజు ముదిరాజ్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. మహా శివ పడిపూజ వేడుకల్లో భాగంగా స్వాములు తన్మయత్వంతో భక్తి, భజన గీతాలు.. హరహర మహాదేవ్ అంటూ శివ నామస్మరణం చేశారు. ఈ కార్యక్రమంలో బీసీ అధ్యక్షులు చందు, కమల్, సురేష్ తదితరులు పాల్గొన్నారు.



# ‘సీఎంఆర్ఎఫ్’ సద్వినియోగం చేసుకోండి ఎమ్మెల్యే మర్రి రాజశేఖర్ రెడ్డి



మల్కాజిగిరి, మేజర్ న్యూస్: అనారోగ్యంతో బాధపడుతున్న నిరుపేదలు ముఖ్యమంత్రి సహాయ నిధి(సీఎంఆర్ఎఫ్)ని సద్వినియో గం చేసుకోవాలని మల్కాజిగిరి శాసన సభ్యు లు మర్రి రాజశేఖర్ రెడ్డి సూచించారు. గౌతం నగర్ డివిజన్ మిర్జాలగూడకు చెందిన కె.లా వణ్య కు సీఎంఆర్ఎఫ్ ద్వారా మంజూరైన రూ39 వేల చెక్ ను బుధవారం ఎమ్మెల్యే, కార్పొరేటర్ మేకల సునీత రాముయాదవ్ తో కలిసి బాధితురాలుకు అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు మేకల రాముయాదవ్, బైరు అనిల్ తదితరులు పాల్గొన్నారు

# ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి కృషి

**మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్**



జీడిమెట్ల మేజర్ న్యూస్ : ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. బుధవారం కుత్బుల్లాపూర్ నియోజకవర్గం పరిధి గాజులరామారంలో మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కూన శ్రీశైలం గౌడ్ ని చింతల్ ఆర్యవైశ్య సంఘం నూతన కార్యవర్గ సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కూన శ్రీశైలం గౌడ్ నూతన అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా, సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నూతన కార్యవర్గం ఆర్యవైశ్య సంఘం అభివృద్ధికి తన వంతు సహాయ సహకారాలు ఎల్లప్పుడూ అందిస్తానని తెలిపారు. సంఘం సభ్యులంతా కలిసికట్టుగా ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయాలని సూచించారు. నియోజకవర్గంలో అన్ని సంఘాల అభివృద్ధికి తాను ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు జూలూరి విజయ్ గుప్తా, ఉపాధ్యక్షులు జూలూరి వీరేందర్ గుప్తా, గోపరపు శ్రీనివాస్ గుప్తా, ప్రధాన కార్యదర్శి మహంకాళి ప్రభు రాజ్ గుప్తా, కోశాధికారి ఇల్లందుల కృష్ణకుమార్ గుప్తా, సలహాదారులు శివశంకర్ గుప్తా, నారాయణ ప్రసాద్, సత్య ప్రసాద్, సిద్ధి రాములు, భద్రయ్య, రాజయ్య, విజయ్ కుమార్ నాంపల్లి, ఎర్రం రమేష్, శ్రీరామ్ రమేష్, మురళీధర్ గుప్తా తదితరులు పాల్గొన్నారు.

# హెచ్‌ఎమ్‌డిఎ పార్క్‌ను సందర్శించిన కార్పోరేటర్ రాగుల



వనస్థలిపురం,మేజర్‌న్యూస్ఃవనస్థలిపుర గణేష్ టెంపుల్ దగ్గర ఉన్న హెచ్‌ఎమ్‌డిఎ పార్క్‌ను బుధవారం కార్పోరేటర్ రాగుల వెంకటేశ్వర్ రెడ్డి సందర్శించి సమస్యలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పార్క్ అభివృద్ధికి అవసరమైన మౌళిక సదుపాయాలు కల్పించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. ముఖ్యంగా సి.సి కెమెరాలు, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో కాలనీల వాసులు బీరప్ప, రాంరెడ్డి, సాయికిరణ్‌గౌడ్, సుధాకర్‌రెడ్డి, బాలస్వామి, రామ్‌రెడ్డి, రమేష్, సంగప్ప, కృష్ణారెడ్డి పాల్గొన్నారు.

# పి.ఎం.విశ్వకర్మ పథకంకింద అర్హులైన లబ్దిదారులను ఎంపిక చేసి రుణాలు అందించాలి

## జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి





సిటీబ్యూరో,మేజర్న్యూస్ః నియోజకఅభివృద్ధి కార్యక్రమం,ప్రత్యేక అభివృద్ధి నిధులతో పూర్తి చేసిన పనుల ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలని హైదరాబాద్ జిల్లా కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి అధికారులను ఆదేశించారు. బుధవారం జిల్లా కలెక్టరేట్లోని సమావేశ మందిరంలో సి.డి.పి.,ఎస్.డి.ఎఫ్. దిశా, పి.ఎం.స్వానిధి,పి.ఎం. విశ్వకర్మ తదితర అంశాలపై నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన పాల్గొని సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రత్యేకంగా అసెంబ్లీ నియోజక అభివృద్ధి కార్యక్రమం,ప్రత్యేక అభివృద్ధి నిధులతో జిల్లాలో చేపట్టిన పనుల పురోగతిపై శాఖలవారిగా ఆయన సమీక్షించారు. పురోగతిలో ఉన్న పనులను యుద్ధ ప్రాతిపదికను పూర్తి చేయాలని,పూర్తి అయిన పనులను ప్రారంభోత్సవానికి సిద్ధం చేయాలన అధికారులను ఆదేశించారు. జిల్లాలో పి.ఏం.విశ్వ కర్మ పథకం కింద రుణాలు అందించేందుకు ప్రత్యేక డ్రైవ్ను పెట్టి అర్హులైన లబ్దిదారులను ఏంపికచేసి,వారికి రుణాలు అందించాలని ఆయన సూచించారు. త్వరలో దిశా సమావేశం ఏర్పాటు చేయనున్నందున, పి.ఎం. స్వనిధి,పి,ఎం. విశ్వకర్మ ,బ్యాంకు లింకేజీ,హౌసింగ్ ద్వారా ఏంత మందికి రుణాలు ఇచ్చారు ఇంకా ఏంత మందికి ఇవ్వవల్సి ఉంది ఆనే కచ్చితమైన సమాచారంతో సమావేశంలో పాల్గొనాలని అధికారులను ఆయన ఆదేశించారు. ఈ సమావేశంలో డి.ఆర్.ఓ. ఈ.వెంకటాచారి,యు.సి.డి.అడిషనల్ కమీషనర్ చంద్రకాంత్రెడ్డి, ఎల్.డి.ఎం. సుబ్రమణ్యం, అధికారులు జి.ఎం. ఇండస్ట్రీ పవన్కుమార్.డి.ఈ.ఓ. ఆర్. రోహిణి, డి.ఎం. అండ్ హెచ్.ఓ. డా. జె. వెంకటి,ప్రణాళిక శాఖ జాయింట్ డైరెక్టర్ డా. ఎన్. సురేందర్,డి.టి.డబ్ల్యు. ఓ. ఆర్. కోటాజీ,డి.ఎం.డ బ్ల్యు.ఓ ఇలియాజ్ అహ్మద్, ఈ.ఈ. షఫిమియాతోపాటు వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి యువత స్వయం ఉపాధిని ఏర్పరుచుకోవాలి

## - గొట్టిముక్కల వెంకటేశ్వర రావు




హైదర్ నగర్ మేజర్ న్యూస్ :కూకట్ పల్లి సర్కిల్ హైదర్ నగర్ విలేజ్ లో సాదా కృష్ణ, సాదా రంజిత్ కలిసి సౌమ్య సారీ రోలింగ్ అండ్ డ్రైవాష్ షాప్ ను ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా కూకట్ పల్లి కాంగ్రెస్ సీనియర్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు ప్రారంభించి వారికీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత ప్రభుత్వ ఉద్యోగాలపై ఆధారపడకుండా స్వయం ఉపాధిని పెంపొందించుకోవాలని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కృష్ణ, రంజిత్ లను అభినందించారు. ఈ కార్యక్రమంలో మేకల సుదర్శన్, సాదా దానయ్య, శ్రీకాంత్ పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన 1104 యూనియన్ 75వ వార్షికోత్సవాల సంబరాల అంబరాలు



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః విద్యుత్ శాఖలో 110 యూనియన్ ప్రారంభించి 75 సంవత్సరాలు పూర్తి చేసుకునన సందర్భంగా బుధవారం లంచ్ ఆవర్లో బేగంబజార్ డివిజన్లోని అన్ని సెక్షన్ కార్యాలయాల్లో,సబ్ స్టేషన్లలో, సబ్ డివిజన్లలో,డివిజన్ కార్యాలయాల్లో అంగరంగ వైభవంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రాంతీయ అధ్యక్ష,కార్యదర్శులు తమ సర్కిల్ పరిధిలో పాల్గొని యూనియన్ నేతలకు,సభ్యులందరికి ప్రత్యేకంగా ప్లాటీనం జూబ్లీ వేడుకల శుభకాంక్షలు తెలియజేశారు. బుధవారం ఉదయం ప్రధానంగా స్టేట్ బాడీ,రీజినల్ బాడీ, బేగబజార్,చార్మినార్,ఆస్మాన్ఘడ్ డివిజన్ల బాడీ ప్రతినిధులు, సర్కిల్ బాడి అండ్ ఎం.ఆర్.టి. బాడీ ప్రతినిధులు, సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొని ప్రత్యేకంగా ప్లాటీనం జూబ్లీ కేక్ను కట్ చేసి,శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ వేడుకల్లో యూనియన్ సౌత్ సర్కిల్ బేగంబజార్ డివిజన్ అధ్యక్షులు ఎం.ఏ. రషీద్,డివిజన్ కార్యదర్శి ఎన్. నర్సింహ్మా నాయక్,వర్కింగ్ ప్రెసిడెంట్ వి. సూర్యా నాయక్,డివిజన్ అడిషనల్ సెక్రెటరి జె. రవి, కోశాధికారి ఆర్. మల్లికార్జున్తోపాటు పలువురు



నేతలు,యూనియన్ సభ్యులు పాల్గొన్నారు. అనంతరం సహ పంక్తి భోజనం కార్యక్రమం జరిగింది.




# మరొక్క మారు గెలిపించండి

## ఉపాధ్యాయ శాసనమండలి అభ్యర్థి కూర రఘోత్తం రెడ్డి




సోమాజిగూడ /మేజర్ న్యూస్ : ఒక సామాన్య ఉపాధ్యాయుడిగా తనకు ఉన్న ,ఉపాధ్యాయ సమస్యల పరిష్కారం కోసం ఎం ఎల్ సి గా ఇన్నేళ్లు పని చేసిన అనుభవంతో కరీంనగర్, మెదక్, నిజామాబాద్, ఆదిలాబాద్ ఉపాధ్యాయ శాసనమండలి ఎన్నికల్లో ఎం ఎల్ సి గా మళ్ళీ పోటీ చేస్తున్నాను ఆశీర్వదించాలని కూర రఘోత్తం రెడ్డి ఉపాధ్యాయులకు విజ్ఞప్తి చేశారు.సోమాజిగూడ ప్రెస్ క్లబ్ ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయ సంఘాలు ఈసారి ఎం ఎల్ సి ఎన్నికల్లో కార్పొరేట్ విద్యా సంస్థల అధిపతులకు టికెట్లు కేటాయించడం దారుణమని అన్నారు. ముప్పై ఆరు సంవత్సరాలుగా ఉపాధ్యాయునిగా తాను పని చేశానని,గత ఆరేళ్లుగా ఎం ఎల్ సి గా పలు ఉపాధ్యాయులకు ఉపకరించే పనులను పూర్తి చేశానని ఆయన తెలిపారు.ఇద్దరు ముఖ్యమంత్రులతో, అధికారులతో కలిసి పని చేసిన అనుభవం తనకు ఉందన్నారు.ప్రస్తుతం కొన్ని సంఘాలు కార్పొరేట్ శక్తులకు టికెట్లు కేటాయించాయని తెలిపారు.ఉద్యమాల చరిత్ర తెలియని వారికి టికెట్లు అమ్ముకున్నారని ఈ విషయం ఉపాధ్యాయ లోకం గమనించాలని పేర్కొన్నారు.ఒక ఉపాధ్యాయుడికి మాత్రమే ఉపాధ్యాయుల సమస్యలు తెలుస్తాయని, సామాజిక న్యాయం పాటించే వ్యక్తిగా ఉన్న తనకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి గెలిపించాలని ఆయన కోరారు.

# టప్పాచబుత్ర నట్రాజ్నగర్ లోని శ్రీహనుమాన్ దేవాలయంవద్ద ఉద్రిక్తత వాతావరణం

- ఆలయంలోగల శివాలయంలో గొడ్డు మాంసం ముక్కలను పడేసిన గుర్తు తెలియని దుండగులు
- ధర్నాకు దిగిన హిందూ సంఘాలు- భక్తులు....
- ఆలయంవద్ద భారీగా మోహరించిన పోలీసు బలగాలు
- సంఘటన స్థలాన్ని సందర్శించిన సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. చంద్రమోహన్



సిటీబ్యూరో,మేజర్న్యూస్ః ఒకప్పుడు టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ కమ్యూనల్ ఘటనలకు నిలయంగా ఉండెది. మారుతున్న కాలానికి అనుగుణంగా టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ పరిసరాలు కమ్యూనల్ ఘటనలకు ముక్తికలిగాయి. అయినప్పటికి, అప్పుడప్పుడు ఈ ప్రాంతం సమస్యాత్మకమైన ప్రాంతంగానే ఉంటుంది. ఇలాంటి సమస్యాత్మకమైన జీర్రా నట్రాజ్ నగర్ ప్రాంతాల్లో ఆకస్మాత్తుగా ఓ మతం మనోభావాలను దెబ్బతీసేవంటి సంఘటనలు చోటుచేసుకోవడంతో, ఒక్కసారిగా ఈ పరిసర బస్తీల్లో ఉద్రిక్తత వాతావరణం నెలకొనడం... భారీగా పోలీసు బలగాలను మోహరించడం షరా మామూలే. అయితే ఈసారి మాత్రం ఏకంగా శివాలయంలోపల గుర్తు తెలియని దుండగులు గొడ్డు మాంసం ముక్కలను పడేసి,హిందూవుల,భక్తుల మనోభావాలను ఎంతో దెబ్బతీశాయి. దీంతో టప్పాచబుత్ర పోలీస్ స్టేషన్ ప్రాంతం ఈ ఘటనతో ఒక్కసారిగా ఉద్రిక్తత పరిస్థితులకు దారితీసింది. ఈ ఘటనకు సంబంధించి స్థానికులు, టప్పాచబుత్ర పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.... బుధవారం ఉదయం టప్పాచబుత్ర జీర్రా ప్రధాన రోడ్డులగల హనుమాన్ దేవాలయంలోనే రెండు శివాలయాలు ఉన్నాయి. ఇక్కడి ఆలయంలో స్థానిక భక్తులు నిత్యం దేవాలయానికివచ్చి,స్వామివారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తుంటారు. అయితే బుధవారం ఉదయం ఓ భక్తురాలు ఆలయంలో పూజ చేసేందుకురాగా, ఆలయంలోని శివలింగంపై గో మాంసం ముక్కలు పడి ఉండడంతో, వెంటనే ఆ భక్తురాలు ఆలయ పూజారికి,స్థానికులకు విషయం తెలియజేయడంతో,ఈ విషయాన్ని టప్పాచబుత్ర పోలీసులకు,స్థానిక భక్తులకు,హిందూ సంఘాల వారికి తగిన సమాచారం అందించారు. సమాచారంఅందుకున్న టప్పాచబుత్ర పోలీసులు,హిందూ సంఘాలవారు, స్థానిక భక్తులు హుంటాహుటీన ఆలయ ప్రాంగణానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు. అదేవిధంగా కుల్సుంపురా డివిజన్ ఏ.సి.పి. మహ్మద్ మునవర్,టప్పాచబుత్ర ఇన్స్పెక్టర్ రాములుకూడ పోలీసు సిబ్బందితోకల్సి ఆలయానికి చేరుకున్నారు. ఆలయంలోగల శివాలయంలో పడిఉన్న గొడ్డు మాంసం ముక్కలను అక్కడినుంచి పోలీసులు తరలించారు. శివాలయంలో గొడ్డు మాంసం ముక్కలు వేయడం వార్త నగర ం అంతటా దావాలంగా వ్యాపించంతో, ఒక్కసారిగా బి.జె.పి.నేతలు, బజరంగ్ దళ్ ,వి.హెచ్.పి.,హిందూవాహినీ తదితర హిందూ సంఘాల కార్యకర్తలు పెద్ద సంఖ్యలో దేవాలయానికి చేరుకుని నడిరోడ్డుమీదే ధర్నాకు దిగి పెద్ద ఏత్తున జై శ్రీరాం అంటూ ,నినాదాలు చేశారు. దీంతో ఆ ప్రాంత పరిసరాలు ఒక్కసారిగా ఉద్రిక్తత వాతావరణంకు దారితీసింది. సమాచారం అందుకున్న సౌత్ వెస్ట్ జోన్ డి.సి.పి. చంద్రమోహన్,అడిషనల్ డి.సి.పి. ఇక్బాల్ సిద్దిఖీ,ఏ.సి.పి.లు వెంకట్రెడ్డి, శ్రీనివాస్లతోపాటు గుడిమల్కాపూర్,ఆసిఫ్నగర్, షాహినాయత్గంజ్,మంగళ్హాట్,కుల్సుంపురా పోలీస్ స్టేషన్ల ఇన్స్పెక్టర్లు,ఎస్.ఐ.లు,టాస్క్ఫోర్స్ టీమ్,క్యూ ఆర్.టి. టీమ్, పోలీసు అదనపు సిబ్బంది సంఘటన స్థలానికి చేరుకుని భారీ బందోబస్తును చేపట్టారు. పవిత్రమైన శివాలయంలో గొడ్డు మాంసం ముక్కలను పడేసిన నిందితులను




కఠినంగా శిక్షించాలి–బి.జె.పి. నేతలు.....

హిందూవుల ఆరాధ్య దైవమైన శివాలయంలో గొడ్డు మాంసం ముక్కలను పడేసి,హిందూవుల మనోభావాలను దెబ్బతీయడమేగాక, ఆలయాన్ని అపవిత్రం చేసిన నిందితులను అరెస్టు చేసి,కఠినంగా శిక్షించాలని లేనిచో తాము తీవ్ర స్థాయిలో ఆందోళనలు చేపడతామని పలువురు బి.జె.పి. నేతలు హెచ్చరించారు. మంగళ్హాట్ డివిజన్ కార్పొరేటర్ శశికళ, బి.జె.పి. నేతలు కట్లా ఆశోక్,దేవర వంశీ,గంజియ రఘునాథ్లు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత హిందూవులపై,హిందూ దేవాలయాలపై దాడులు పెరిగిపోతున్నాయని,తెలంగాణ రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షిణించిపోతున్నాయనివారు ఆందోళనను వ్యక్తంచేశారు. తాము శాంతియుత వాతావరణాన్ని,మతసామరస్యాన్ని కోరుకుంటుంటే, మతోన్మాద దుండగులు తమ దేవాలయాలపై దాడులుచేసి,మమ్మల్ని మరింత రెచ్చగొడితే తగిన రీతిలో దుండగులకు బుద్ధిచెబుతామన్నారు. చట్టంపై,పోలీసులపై ఉన్న నమ్మకంతోనే తాము ఏలాంటి చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడకుండా శాంతియుతంగా తమ ఆందోళనను విరమింపజేశామని,శివాలయంలో గొడ్డు మాంసం ముక్కలను పడేసి,ఆలయాన్ని ఆపవిత్రంపాలు చేసిన నిందితులను వెంటనే గుర్తించి,వారిని కఠినంగా శిక్షించాలని వారు పోలీసు అధికారులను డిమాండ్ చేశారు.